దేవాలయాలను పనరావాస కేంద్రాలుగా మారిస్తే ఊరుకోం

విశాలాంధ్ర- పులివెందుల: హిందూ దేవాలయాలను రాజకీయ పునరా వాస కేంద్రాలుగా మారిస్తే ఊరుకునేదిలేదని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వంగల శశిభూషణంరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీలో అన్యమతస్తులు, నేరచరిత్ర ఉన్న వారికి స్థానం కల్పించడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక శ్రీవారి ఆలయం ఎదుట గురువారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయాలకు పాలక మండలిలలో అన్యమతస్తులకు స్థానం కల్పించచడాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నా మన్నారు. కలియుగదైవంగా భావించే శ్రీవెంకటేశ్వర దేవస్థానంలో కమిటీ సభ్యులుగా నేరచరిత్ర, అన్యమతస్తులను నియమించి హిందూ పవిత్రతను వైసీపీ ప్రభుత్వం అప్రతిష్టపాలు చేసిందన్నారు. ఇందుకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టామని, ఇందుకు అపూర్వ స్పందన లభించిందన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు అన్నారెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తేరా మహేశ్వరరెడ్డి, పోరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి, పగడాల రాజశేఖర్, కోడిమూర్తి శ్రీరాములు,నవీన్, విష్ణు, కెవి రమణారెడ్డిలు పాల్గొన్నారు.

డిష్ వెంకటరెడ్డికి ప్రశంసాపత్రం

విశాలాంధ్ర- పులివెందుల: పులివెం దుల మండలం నల్ల పురెడ్డిపల్లికి చెందిన డిష్ వెంకటరెడ్డికి గురువారం ప్రశంసా పత్రం అందజేశారు. తండ్రి పాలెం వెంకటరామిడ్డి ఇటీవల కాలంలో మరణించారు. ఈ నేపథ్యంతో తండ్రి నేత్రాలను దానం చేసేందుకు వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు అంగీకరించారు. ఈ క్రమంలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని డిష్ వెంకటరెడ్డికి స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, అక్కడి పాఠశాల ప్రధా నోపాధ్యా యురాలు కృష్ణవేణి చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అంద జేశారు. నేత్రదాన పక్షోత్సవాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యక్షుడు రమణ, పాల్గొన్నారు.

భట్టి విక్రమార్కకు స్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తెలంగాణలో విజయవంతంగా పూర్తి చేసుకొని ఇడువులపాయ వెళ్తు మార్గ మధ్యంలో కడపకు విచ్చేసిన తెలంగాణ కాంగ్రెస్ సీఎల్పీ నాయకుడు మల్లు పట్టి విక్రమార్కకు కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మెంబర్ బండి జకరయ్య, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జ తిరుమలేష్ అలంకాన్ పల్లె సర్కిల్ వద్ద స్వాగతం పలికారు. అనంతరం బట్టి విక్రమార్క మాట్లాడుతూ పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ప్రారంభం నుంచి చివరి వరకు పాల్గొన్న వ్యక్తిగత సిబ్బంది, పాదయాత్ర ఆసాంతం వివిధ విభాగాల్లో సేవలు అందించిన నాయకులు, భద్రతా సిబ్బందితో కలిసి తిరుపతికి ప్రత్యేక బస్సులో ప్రయాణమై ముందుగా మా కాంగ్రెస్ పార్టీ దివంగత ముఖ్యమంత్రి అయిన స్వర్గీయ రాజశేఖర్ రెడ్డికి నివాళులర్పించి ఆ మహానేత ఆశీర్వాదం కోసం వచ్చానని తెలిపారు. రాబోవు రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడం తథ్యమని ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధించేందుకు తెలంగాణ కాంగ్రెస్ కూడా అండగా ఉంటుందని స్థానిక నాయకులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంశీ యాదవ్, రత్నం, భువన ఏకాదశి రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో మహిళలదే కీలకపాత్ర

విశాలాంధ్ర- పులివెందుల: దేశాభివృద్ధిలో మహిళలదే కీలకపాత్ర అని ఆర్ఎస్ఎస్ డిస్ట్రిక్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీకాంత్ అన్నారు. స్థానిక వైఎస్ విఆర్ఎవ్ ప్రభుత్వ బాలికల కళాశాలలో గురువారం భారతదర్శన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, ఇందుకు ఇటీవల కాలంలో చంద్రయాన్-3 ప్రాజెక్టులో అత్యధికంగా మహిళలు భాగస్వామ్యమ వడం మనందరికి గర్వకారణమన్నారు. దేశానికి గొప్ప నాయకులను అందించడంలో మహిళలు కీలక పాత్రపోషిస్తారన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మండల ఇన్‌చార్జి హరికృష్ణ, సాంస్కృతిక అధ్యాపకురాలు నాగేంద్రమ్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తప్పుల్లేకుండా ఓటర్ల జాబితా :స్పెషలాఫీసర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తప్పులు లేకుండా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని జిల్లా పరిశ్రమల అధికారి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ నాగరాజు స్థానిక సిబ్బందిని ఆదేశించారు. 127-రైల్వేకోడూరు (ఎస్సీ) నియోజకవర్గ పరిధిలోని చిట్వేల్ మండలంలో గురువారం 8, 10, 11, 16, 30, 32 పోలింగ్ బూత్ ల వారీగా ఓటర్ల జాబితా ను పరిశీలించారు. ఓటర్ల జాబితాలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అర్హులైన వారి అందరికీ ఓటు హక్కు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా రెండు ప్రాంతాలలో ఓటు ఉన్న, చనిపోయిన వారి ఓట్లను జాబితా నుండి తొలగించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను గుర్తించి ఓటరు జాబితాలో చేర్పించాలన్నారు. ఓటర్ జాబితాలో తప్పులు దొర్లితే బిఎల్ఓలదే బాధ్యత అని హెచ్చరించారు. తాహశీల్దారు శిరీష, బిఎల్ఓ లు స్పెషల్ ఆఫీసర్ వెంట ఓటర్ జాబితా పరిశీలనలో పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర- నందలూరు : ప్రమాదవశాత్తు రైలు నుంచి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన నందలూరు రైల్వే స్టేషన్లో గురువారం చోటుచేసు కుంది. లోక్ మన్ తిలక్ నుండి మధురై కి వెళు ళ మధురై స్పెషల్ రైలు నుంచి సోలాపూర్ నుండి తిరుమలకు వెళుతున్న మహేష్ మచ్చా(34) అనే ప్రయాణికుడు ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. తీవ్ర గాయాల పాలైన క్షతగాత్రున్ని సీనియర్ మెడికల్ ఆఫీసర్ బచ్చు జయ భాస్కరరావు ప్రథమ చికిత్స అందించారు. 108 వాహనానికి సమాచారం అందించిన వారు రావడం ఆలస్యం కావడంతో ఆ వ్యక్తి మృతి చెందాడు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం కడప పట్టణంలోని రిమ్స్ వైద్యశాలకు తరలించారు. మృతుడు మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన సోలాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతునితోపాటు ప్రయాణిస్తున్న గ్రామస్తులు రేణిగుంట వరకు వెళ్లి తిరిగి నందలూరుకు చేరుకుని మృతదేహంతో పాటు రిమ్స్ కు వెళ్లారు.

కామ్రేడ్ శాంతమ్మ స్తూపావిష్కరణ చేపట్టిన సిపిఐ రాష్ట్ర నాయకులు

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు కే సుబ్బన్న సతీమణి, గూడూరు మాజీ ఎంపీటీసీ, సిపిఐ నాయకురాలు కర్నాటి శాంతమ్మ స్తూపమును సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఓబులేసు, జి ఈశ్వరయ్యలు ఆవిష్కరించారు. గురువారం స్థానిక ఆలంఖాన్ పల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శాంతమ్మ చిన్నతనం లోనే 1949 లో సిపిఐ నిషేధ సమయంలో జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలైన నంద్యాల నాగిరెడ్డి, జె వెంకట్రామిరెడ్డి లాంటి వారికి నిషేధాజ్ఞలు లెక్కచేయకుండా భోజనాలు చేరవేసేవారన్నారు. కే శాంతమ్మ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు కే సుబ్బన్న కు స్వయాన అక్క కూతురు కావడంతో, కమ్యూనిస్టు ఉద్యమంపై, నాయకుల పట్ల అచంచలమైన విశ్వాసాన్ని కలిగి ఉండడం వల్ల పార్టీ నాయకులు కే సుబ్బన్నతో వివాహం జరిపించారన్నారు. నాటి నుండి నేటి వరకు ఎన్ని కష్టాలు ఎదురైనా నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి వరకు కమ్యూనిస్టుగా జీవించారన్నారు. కే శాంతమ్మ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలుగా మహిళల సమస్యల పైన, మహిళలు పై జరుగుతున్న దాడులు వేధింపులపై అనేక పోరాటంలు నిర్వహించారన్నారు. వ్యవసాయ కూలీల సమస్యలపై కూలి రేట్లు పెంచాలని పెత్తందారులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో కీలక భూమిక పోషించారన్నారు. కుల వివక్షత, అంటరానితనం, వెట్టి చాకిరి విముక్తి కోసం, రెండు గ్లాసుల విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. పార్టీ ఇచ్చిన దున్నేవాడికే భూమి అనే నినాదాన్ని అందుకొని సాగిన సమరశీల పోరాటాలలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. శోత్రియం భూములు పంచాలని భూస్వాములకు ఎదురొడ్డి నిలిచారన్నారు. రామన పల్లె భూ పోరాటంలో దళిత వాడను భూస్వాములు తగలబెట్టిన సందర్భంగా దళితులకు అండగా నిలిచిందన్నారు. ఒక వైపు కుటుంబాన్ని, మరోవైపు పార్టీని సమర్థవంతంగా నడిపిస్తూనే కడప మండలం గూడూరు ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. శాంతమ్మ భర్త కే సుబ్బన్న కార్మిక సమస్యలపై అవిశ్రాంత పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. జిల్లాలో కమ్యూనిస్టు శ్రేణులు అవసరమై ఇంటికి వస్తే ఆశ్రయం కల్పించి ఆదరించే వారన్నారు. ఆలం ఖాన్ పల్లెలో విద్యార్థి, యువజన, బాల సంఘాలను ఏర్పాటు చేసి సంక్రాంతి యువజన ఉత్సవాలను ప్రతి ఏటా నిర్వహించి కుల మతాలకతీతంగా నిర్వహించి కక్షలు కార్పన్యాలను రూపుమాపేందుకు కృషి చేశారన్నారు. జీవితంలో అనేక ఆటుపోట్లు ఎదురైనప్పటికీ, ఆర్థికంగా చితికిపోయినప్పటికీ నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి వరకు కమ్యూనిస్టుగా జీవించిన శాంతమ్మ గారి మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గా భవాని సిపిఐ జిల్లా కార్యదర్శి జి.చంద్ర, ఏపీ ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చంద్రా నాయక్,పెంచలయ్య, సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగ సుబ్బారెడ్డి, సుబ్రమణ్యం, బషీరున్నిసా, విజయలక్ష్మి, నగర నాయకులు మద్దిలేటి, పి మల్లికార్జున, వి భాగ్యలక్ష్మి, సోమారపు సుబ్బరాయుడు, నరసింహారావు, అజయ్, చెంచయ్య, నాగరాజు, భరత్, అరుణ్, శాంతమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకు మద్దతుగా భారీ ర్యాలీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో కడప తెలుగుదేశం పార్టీ నియోజకర్గ ఇంఛార్జి వివిఎస్ అమీర్ బాబు ఆధ్వర్యంలో భారీ సంఘీభావ యాత్ర అంగ రంగ వైభవంగా బ్యాండ్ మేళాలతో, టపాసులతో, డి జె సౌండ్ సిస్టంలతో, పుష్పాలతో రెండో గాంధీ బొమ్మ దగ్గర నుండి అల్మాస్పేట్ సర్కిల్ వరకు వందలాది మంది కార్యకర్తలతో నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజలకు అభివాదం చేస్తూ ఈ అరాచక ప్రభుత్వం గురించి ఈ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజల అందరి పైన చేస్తున్న దాడుల గురించి ప్రజలకు వివరిస్తూ వెళ్లడం జరిగింది. ఈ సమావేశంలోకడప జిల్లా అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, కడప నగర అధ్యక్షులు సానపు రెడ్డి శివ కొండారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుఅలంకాని పల్లె లక్ష్మిరెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వికాస్ హరి మాట్లాడుతూ ఈ సైకో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, అన్యాయాలు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలపై, చేస్తున్నా దాడులు గురించి ఇక్కడ డిప్యూటీ సీఎం అంజద్ భాష తమ్ముడు అహ్మద్ భాషా చేస్తున్న అరాచకాలు భూ దందాలు, మట్టి, ఇసుక మైనింగ్ మాఫియా, ఈ సైకో జగన్మోహన్ రెడ్డిరెడ్డి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ చార్జీలు, నిత్యవసర సరుకులు, పెట్రోల్, డీజిల్, మొదల గున వాటి పైన బాదుడే బాదుడు చేస్తున్నాడు అని చెప్పడం జరిగినది. కడప నియోజకవర్గ ఇన్చార్జ్ వి ఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ మన నారా చంద్రబాబు నాయుడు ముఖ్యంగా మన ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం ఒక ప్రత్యేకమైన మేనిఫెస్టోను విడుదల చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సానపు రెడ్డి రవిశంకర్ రెడ్డి, ఆమూరి బాల దాసు, నక్కల శివరాం, కొండా సుబ్బయ్య, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, బుర్రి రెడ్డయ్య యాదవ్, మురికి నాటి సునీత, మురికినాటి అంజి, వరద పార్వతి యాదవ్, వరద కిరణ్ కుమార్ యాదవ్, రాయల్ కరిముల్లా, కత్తి రవీంద్ర, రామరాజు పల్లె సుధాకర్ యాదవ్, యూనస్ భాష, కొమ్మలపాటి సుబ్బరాయుడు, అనిల్, కాజాపీర్, జిలాని భాష, జియావుద్దీన్, బిట్ట శ్రీధర్, మాసాపేట శివ, రహిమాన్, బండి జయ శేఖర్, జనార్దన్ రెడ్డి, శ్రీనివాసులు, కుంట శివ, భరత్, ఆదిల్, ఆరిఫ్, రాంప్రసాద్, సురేష్, సుబ్బరాయుడు యాదవ్, వరప్రసాద్, రవి, స్వర్ణ లత, శ్రీదేవి, గంగాధర్ యాదవ్, నాయకులు, టీడీపీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

హిందూధర్మంపై విషప్రచారం తగదు

విశాలాంధ్ర- వేంపల్లె: హిందూధర్మంపై విషప్రచా రం తగదని బిజెవైఎమ్ గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం వేంపల్లెలో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో వేంపల్లె పంచాయతీ పరిధిలో కొంత మంది అన్యమతస్థులు గీతానీజ్ఞానామృతం పేరిట విక్రయించే విషయాన్ని తాము పరిశీలించామన్నారు. అదంతా బోగస్ అని అది కేవలం అన్యమతస్థులు మాత్రమే ఆ పుస్తకాలను విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు., తక్కువ ధరకు భగవద్గీత పుస్తకాన్ని ఇస్తామని మాయమాటలు చెప్పి హింతువులను మతమార్పిడీలకు ప్రేరేపిస్తున్నారన్నారు. హిందూ ధర్మమే మానవాళికి శ్రీరామరక్ష అన్నారు. ప్రతి హిందువు ఇలాంటి ప్రేరేపన ఘటనల ను తిరస్కరించి వారికి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు రామంచంద్రారెడ్డి, సునిల్‌కుమార్, చరణ్, సుష్మ, శశి పాల్గొన్నారు.

అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి

విశాలాంధ్ర-పీలేరు: అనుమానాస్పద స్థితిలో యువకు డు మృతి చెందిన సంఘటన పీలేరు పట్టణంలోని కోటపల్లి సమీపంలో గురువారం చోటు చేసుకుంది. పీలేరు ఇన్చార్జి సీఐ సురేష్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కాకులారంపల్లె పంచాయితీ ఇంద్రమ్మ కాలనీ కు చెందిన సుధాకర్(37) తన కుమార్తె నందినిని వెంటపెట్టుకొని కోటపల్లి బాలికొన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతుండడం తో అక్కడికి ఆటోలో వదలడానికి వచ్చారు. తన కుమార్తెను పాఠశాలలో వదిలడంతో తరగతి గదిలోకి వెళ్ళింది. ఈ నేపథ్యంలో పాఠశాల బయట ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆటో దగ్గరకు వచ్చారని తెలిపారు. తమకు అర్జంటుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు వదిలి పెట్టాలని సుధాకర్ ను అడుగుతూ ఒక వ్యక్తి ఆటోలో ఎక్కాడు. ఇంతలో వెనుక నుంచి ఏదో ఒక పెద్ద శబ్దంతో గుచ్చినట్లుగా అనిపించడంతో వెనుక తిరిగి సుధాకర్ చూశాడు. అప్పటికే ఆటోలో ఉన్న వ్యక్తి పారిపోవడంతో సుధాకర్ కొంతసేపటికి సంఘటనా స్థలంలోనే కుప్పకూలిపోయాడు. వెంటనే సుధాకర్ ను పీలేరు ప్రభుత్వాసుపత్రికి తీసుకురావడంతో అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృత్యుణ్ణి భార్య అశ్విని,కుమార్తె నందినితో పాటు కుమారుడు చేతన్ (12) సంవత్సరాలు ఉన్నారు. ఈ క్రమంలో పీలేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లక్ష్యా అకాడమీ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర -కడప : 2022 అక్టోబర్ నెల లో విడుదలైన ఎస్ ఎస్సి ఉద్యోగాల భర్తీ లో విజయం సాధించిన లక్ష అకాడమీ విద్యార్థులను డైరెక్టర్ బసిరెడ్డి పోలిరెడ్డి అభినందించారు. గోపిరెడ్డి శిరీష రోల్ నంబర్- 8006002178 బార్డర్ సెక్రెటరీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), ఓబుల శెట్టి మని- రోల్ నంబర్ 8006003783 అస్సాం రిఫ్లెష్ (ఏఆర్), కందుల కార్తీక్ కుమార్ రెడ్డి- రోల్ నంబర్ 8006011799 అస్సాం రిఫ్లెష్ (ఏఆర్) విద్యార్థులు ఉద్యోగాలు సాధించడంలో కృషి చేసిన లక్ష్య అకాడమీ అధ్యాపక బృందానికి స్టాఫ్‌కు డైరెక్టర్ బసిరెడ్డి పోలిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సిఆర్‌సిఎఫ్ నందు 129929 ఉద్యోగాలు మరియు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆర్పిఎఫ్ నందు ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని త్వరలో నోటిఫికేషన్ జారీ చేయబోతున్నారని కేంద్ర ప్రభుత్వం తెలియజేయడమైనది. అభ్యర్థులు గమనించగలరు. సిఆర్ఓ ఎఫ్ మరియు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ నందు ఉద్యోగాలకి లక్ష అకాడమీ నందు 04 సెప్టెంబర్ 2023 నుండి క్లాసులు ప్రారంభమగును అని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు మరిన్ని వివరాలకు 9959 52048 నెంబర్ను సంప్రదించాలని కోరారు.

విద్యుత్ కోతలతో విద్యార్థుల అవస్థలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని విద్యుత్ కోతలు అధికంగా ఉండటంతో విద్యార్థులకు వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సమస్యలు ఉన్నాయని, పాఠశాలల్లో నాడు-నేడు ద్వారా ఆర్ఓ వాటర్ ప్లాంట్‌లు ఇచ్చిన పనిచేయకపోవడంతో ట్యాంకుల్లో ఉండే నీరును విద్యార్థు లు త్రాగునీటికి ఉపయోగించుకుంటూ, ట్యాంకులు కూడ శుభ్రత లేకపో వడం పైన మూతలు లేకపోవడంతో కోతులు కూడ వాటిలోకి దిగి అపరిశుభ్రం చేస్తు ఉండటంతో పిల్లలు అవే తాగేందుకు ఉపయోగించుకుంటూ జ్వరాలకు గురౌతున్నారని విద్యార్థులు తెలియజేస్తున్నారు. కొన్ని పాఠశాలలు మాత్రం ఫిల్టర్ నీళ్లు బయట నుండి తెప్పించుకొని ఉపయోగించుకుంటు న్నారని, కొన్ని మాత్రం మోటార్ నీళ్లనే ఉపయోగించుకుంటున్నారని, వసతి గృహాల్లో కూడ ఇదే పరిస్థితి ఏర్పడి ఉన్నాయన్నారు. కనీసం ఫిల్టర్ నీళ్లు కూడ బయటి నుంచి తెప్పించుకోకపోవడం అధికారులు మాకేంటి అనే పరిస్థితులో అధికారులు ఉన్నారని, ప్రస్తుతం ఒక్క ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో తప్ప మిగతా హాస్టల్లలో పనిచేయకపోవడం ట్యాంకు నీళ్లే ఉపయోగించుకుం టున్నారని అన్నారు. పై స్థాయి అధికారులు సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు.

జాతీయ రహదారి విస్తరణ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేసిన ఎంపీపీ చీర్ల

విశాలాంధ్ర - చెన్నూరు : కడప- కర్నూల్ జాతీయ రహదారి(40) విస్తరణలో భాగంగా చెన్నూరు కొత్త రోడ్డు పైన అసంపూర్తిగా ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని గురువారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి వినతి పత్రం అందజేసినట్లు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ తెలిపారు. గురువారం చరవాణి ద్వారా ఆయన మాట్లాడుతూ తమ కుమార్తె వివాహానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. అలాగే కమలాపురం శాసనసభ్యులు పోచమ రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు చెన్నూరులో అసం పూర్తిగా ఉన్న పనుల పై ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఇందులో ముఖ్యంగా చెన్నూరు కడప కర్నూలు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కొత్త రోడ్డు ఇరువైపులా ఇండ్లు ఇండ్ల స్థలాలు కోల్పోయిన బాధితులను ఆదుకోవాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఆయన తెలిపారు. అలాగే చెన్నూరు కొత్త రోడ్డు నుండి పెన్నా నది వరకు 650 మీటర్లు డ్రైనేజీ పనులు, అలాగే సర్వీస్ రోడ్డు పనులు, బస్ షెల్టర్ కోరడం జరిగిందని ఆయన తెలిపారు, మండలం లోని శివాలపల్లె వద్దనుండి, ఓబులంపల్లె వరకు కేసీ కెనాల్ సైడ్ వాల్ దెబ్బతిన్నడంతోపాటు, కె సి కెనాల్ లో వ్యర్థాలు వేయడం వల్ల దుర్వాసన వెద జల్లు తున్నదని, సైడ్ వాల్‌తో పాటు, చెన్నూరు సరస్వతి నగర్ వద్ద నుండి, అరుంధతి నగర్ వరకు కంచ వేయాలని తెలిపినట్లు ఆయన తెలిపారు, అలాగే మండలంలోని బయనపల్లి, కనపర్తి, బలసింగాయ పల్లి, దౌలాతాపురం, ఎస్టీ రామాపురం పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పీహెచ్ సీని కనపర్తి లేఅవుట్లో మంజూరు చేయాలని కోరినట్లు ఆయన తెలియజేశారు, అలాగే చెన్నూరు షుగర్ ఫ్యాక్టరీ మూత పడడం జరిగిందని మండలానికి ఉన్న ఒకే ఒక కర్మాగారం మూతపడడంతో అటు చెరకు రైతులకు, ఇటు కార్మికులకు ఇబ్బందులు ఏర్పడ్డాయని, ఆ కర్మగారంలో ఏదైనా పరిశ్రమలు తీసుకొచ్చి మండల ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరినట్లు ఆయన తెలిపారు, అంతేకాకుండా చెన్నూరు పెన్నా నది సైడ్ వాల్(ఆనకట్టలు) దెబ్బతిన్నాయని వాటి నిర్మాణాన్ని చేపట్టాల్సిందిగా ఆయన చెన్నూరు సమస్యలన్నీ కూడా ముఖ్యమంత్రికి వివరించినట్లు ఎంపీపీ తెలిపారు, సావధానంగా సమస్యలు విన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమస్యలు పరిష్కరిస్తామని ఆయనకు హామీ ఇవ్వడమే కాకుండా తాను ఇచ్చిన మెమొరండాన్ని అక్కడే ఉన్న ఓఎస్డీకి ఇచ్చి కడప జిల్లా కలెక్టర్ కు పంపించాల్సిందిగా తెలపడం జరిగిందని ఎంపీపీ తెలిపారు. తన వెంట తన కుమారుడు చీర్ల శేషు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

కొత్త ఓటర్ల నమోదు పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర- వల్లూరు : ఇంటింటికి తిరిగి కొత్త ఓటర్లు నమోదు పూర్తి చేయాలని కలెక్టర్ విజయ రామ రాజు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వల్లూరులో బిఎల్వోలు చేపట్టిన ఓటర్ నమోదు పరిశీలించి 7,8 ఫారం లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ లో ఒక వ్యక్తి పేరు రెండో పోలింగ్ స్టేషన్లో ఉంటే వారి ఇంటికి వెళ్లి ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటు ఉండేలా చూడాలన్నారు కొత్త ఓటర్లు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారని తహసిల్దార్ శంకరరావును అడిగి తెలుసుకున్నారు. ఓటర్ కార్డులో మార్పులు చేర్పులు ఉంటే వెంటనే పరిశీలించి పూర్తి చేయాలన్నారు. అక్టోబర్ నెల కళ్ళ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ధర్మచంద్ర రెడ్డి , డిటి సుహాసిని ,రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

పోలింగ్ బూతుల వివరాలను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర - కమలాపురం : నియోజకవర్గం లోని ఓటర్ల జాబితా పోలింగ్ బూతుల వివరాలను కడప జిల్లా కలెక్టర్ విజయరామ రాజు గురువారం స్థానిక కమలాపురం తహసీల్దార్ కార్యాలయం పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులతో పాటు ఏవైనా సమస్యలు ఉన్నాయా అనే అంశాన్ని స్థానిక అధికారులతో మాట్లాడారు ఓటర్ల జాబితాతో పాటు పోలింగ్ బూతుల సంబంధిత రికార్డులను వివరాలను ఆరా తీశారు సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో ధర్మ చంద్రారెడ్డి స్థానిక తహసీల్దార్ సరస్వతి రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు లేని ప్రజావేదిక

ఖజానాకు రూ.27వేలు జమ

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులపై అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరత్నమ్మ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ప్రజావేదిక నిర్వహించడం జరిగింది. 1-4-2022 నుండి 31-3-2023 వరకు మండలం లోని 17 గ్రామ పంచాయతీ ల పరిధిలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై ఆడిట్ పూర్తయింది. ఈ నేపథ్యంలో ప్రజాప్రతి నిధులు, ప్రజల నుండి తగిన సలహాలు, సూచనలు స్వీకరించేం దుకు వీలుగా ఈ ప్రజావేదికను గురువారం ఏర్పాటు చేశారు. అయితే దురదృష్టం కొద్దీ వేదిక వైపు అటు ప్రజాప్రతినిధులు గానీ ఇటు బాధ్యత కలిగిన ప్రజలు గానీ కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ఇక్కడికి చేరుకున్న ఓ ప్రజాప్రతినిధి ప్రభుత్వ అధికారులు, సిబ్బంది మినహా మరెవ్వరూ కనిపించకపోవడంతో సదరు ప్రజాప్రతినిధి వెనుదిరిగిపోవడం జరిగింది. నామమాత్రంగా కొనసాగిన ఈ కార్యక్రమంలో ఆ శాఖ అధికారులు, సిబ్బందే కూర్చుని నమోదై ఉన్న పత్రాలను పరిశీలన జరుపుకోవడం గమనార్హం. నేమ్‌బోర్డులు ఏర్పాటు చేయని కారణంగా అందుకు సంబందించిన రూ.27వేల మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేశారు. ఈ కార్యక్రమంలో డి.వి.ఓ. యోగాంజనేయులరెడ్డి, ఏపీడీ ఆనంద్, ఎంపీడీవో భాగ్యలక్ష్మీ, ఏపీఓ నాగసులోచనతో పాటు టెక్నికల్, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన వీఆర్ఏలు

విశాలాంధ్ర-బద్వేల్ : వీఆర్ఏలకు డిఏ రూ.300 నుండి రూ.500 పెంచిన ముఖ్యమంత్రికి ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంక్షేమ సంఘం కృతజ్ఞతలు తెలిపింది. రెవిన్యూ శాఖలో చిరుద్యోగులుగా ఉన్న వీఆర్ఏలకు కరువు బత్యం డిఎను 300 నుండి 500 రూపాయలకు పెంచిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లిపోగు నాగేశం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బద్వేల్‌లోని ఏఐటీయూసీ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు.

ఆటో ను ఢీ కొన్న స్కూల్ బస్సు..

ఐదుగురికి గాయాలు, ఇద్దరి పరిస్థితి ఆందోళనకరం

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లె సిటిఎం రోడ్డులోని ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ తురకపల్లి వద్ద ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు ప్రయాణికులతో వాయల్పాడు వెళుతున్న టాట ఏస్ వాహనాన్ని దీకొట్టింది. ఈ ఘటనలో ఐదుగురు గాయ పడగా ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. గురువారం సాయంత్రం చోటు చేసుకున్న ఘటనపై మదనపల్లి రూరల్ పోలీసుల కథనం ఇలా ఉంది... వాల్మీకి పురానికి చెందిన వాసుదేవా 40 టాటా ఏస్ మినీ వాహనంలో వాల్మీకిపురం మదనపల్లి ప్రయాణికులను తరలిస్తుంటాడు. రోజు మాదిరిగానే గురువారం కూడా వాల్మీకిపురం నుంచి ప్రయాణికులను తోలుకొని మదనపల్లికి వచ్చి తిరిగి ప్రయాణికులతో వాల్మీకిపురం వెళుతుండగా, మార్గమధ్యంలోనే సిటిఎం రోడ్డు, ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ తురకపల్లి వద్ద ఓ ప్రైవేట్ స్కూలు బస్సు వేగంగా వచ్చి ప్రయాణికుల టాటా ఏసీ వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ వాసుదేవా కవిత తీవ్రంగా గాయపడి ఆటోలో ఇరుక్కుపోయారు తక్కిన ముగ్గురు స్వల్పకాయలతో బయటపడ్డారు. డ్రైవర్ వాసుదేవ, కవితను వేరే వేరే ఆటోల్లో స్థానికులు మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా అత్యవసర విభాగం వైద్యులు వారికి మెరుగైన వైద్యం అందించి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో తిరుపతి రుయాకు డాక్టర్లు రెఫర్ చేశారు. ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

రాజంపేటలో వేడుకగా రాఖీ పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సోదరీమణులు తమ సోదరులకు రాఖి కట్టి ఆత్మీయతను చాటుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగానే సరస్వతి విద్యా మందిరం విద్యార్థులు రాజంపేట సబ్ కలెక్టర్ రామకృష్ణారెడ్డి ,డిఎస్పి వి.ఎన్.కె చైతన్య, మునిసిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డిలకు రాఖీలు కట్టి ఆత్మీయతను చాటుకున్నారు. విద్యార్థులకు విషయ అవగాహన కలిగేలా మన సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలిసేలా చేయడం కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరీ మాతాజీ తెలిపారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



నాడు-నేడు పనులపై కలెక్టర్ సంతృప్తి
నిర్ణీత గడువులోపు పనుల పూర్తికి ఆదేశాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ముద్దనూరు రోడ్డులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నాడు-నేడు కార్యక్రమం ద్వారా కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణాలను జిల్లా కలెక్టర్ విజయరామరాజు గురువారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇక్కడ 9 అదనపు గదులు నిర్మించాల్సి ఉండగా 6 గదుల నిర్మాణానికి మాత్రమే అనుమతులు ఉండడంతో ఆ మేరకు పనులు చేపట్టడం జరిగిందని ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మిగతా మూడు గదుల నిర్మాణానికి కూడా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ తగు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిజిటల్ క్లాసులను సందర్శించారు. డిజిటల్ తరగతులపై విద్యార్థుల నుండి సంతృప్తికర సమాధానం రావడంతో కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. కాగా కలెక్టర్ వెంట జమ్మలమడుగు ఆర్డీఓ శ్రీనివాసులు, మండల తాహసీల్దార్ నాగేశ్వరరావు, మండల విద్యాధికారి శివప్రసాద్, మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు అంశాలపై ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. నాడు-నేడు పనులను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-పులివెందుల: నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్, ఏపీఎస్ సీడీసీ వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పీఎమ్‌కేవీవై4.0 ఉచిత 60రోజుల శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానించనున్నట్లు నాక్ అసిస్టెంటు డైరెక్టరు రాకేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ హెవీ మిషనరీ ద్వారా జెసిబి ఆపరేటర్ శిక్షణ ఇస్తారన్నారు. కోర్సుకు పైన తెలిపిన వానీ కంపెనీ ద్వారా శిక్షణ ఇచ్చిరాష్ట్రంలోని పలు మల్టీ నేషనల్ కంపెనీల యందు ఉద్యోగవకాశం కల్పిస్తామన్నారు. ఆసక్తిగల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ నెల 4వ తేదీన అభ్యర్థులు నాక్ భవనం నుంద సంప్రదించాల్సి ఉందన్నారు. మరిన్ని వివరాలకు 9000517637 అలాగే 9985142155 సెల్ నంబర్లను సంప్రదించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-వేంపల్లె: శ్రావణమాసోత్సవాల సందర్భంగా గండికి వెళ్లే డ్రైవర్లందరూ నిబంధనలు పాటించాలని సీఐ గోవిందరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం మూడో శనివారం పురస్కరించుకుని స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంత నుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారన్నారు. ఇటు వేంపల్లె అటు చక్రాయపేట మార్గంలో పలు నిబంధనలు విధించామన్నారు. వేంపల్లె వైపు నుంచి గండిక్షేత్రానికి వెళ్లే వాహనాలు వీరన్నగట్టుపల్లి, అలాగే చక్రాయపేట వైపు ఉంచి వచ్చే వాహనాలు అద్దాలమర్రి క్రాస్ వద్ద నిలిపివేస్తామన్నారు. ఆ రెండు వైపు నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ గండిక్షేత్రానికి అనుమతించమన్నారు. కావున భక్తులు, డ్రైవర్లు సహకరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

గడ్డివామి దగ్ధం- రూ.40వేల నష్టం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె నుంచి పులివెందుల వెళ్లే మార్గంలోని పట్టణ శివార్లలో గురువారం గడ్డివామి దగ్ధమైం ది. ఈ ఘటనలో సుమారు రూ.40వేలు నష్టం సంబవిం చినట్లు శీను చెప్పారు. సన్ననిమ్మల కాయల కోసం శీను వరిగట్టి విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. వామి కాలుతున్న విషయాన్ని ఆ ప్రాంత ప్రజలు గుర్తించారు. మంటలను ఆర్పేసేందుకు ఆ ప్రాంతానికి చెందిన మహ్మద్, మారుతి, వేమ, నాగమల్లారెడ్డిలు ప్రయత్నించారు. ఈ లోపు సమాచారం అందుకున్న అగ్నిమాపక హెడ్ కానిస్టేబుల్ వెంకటసుబ్బయ్య, మీమాంజనేయులు, ఉత్తమరెడ్డి, ప్రభాకర్, రావు, సంజీవరెడ్డి, డ్రైవర్ చిన్న పెద్దయ్యలు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పేశారు.

రాష్ట్ర కార్యదర్శిగా దేవిడ్‌రాజు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నేషనల్ యూనియన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా డేవిడ్‌రాజు ఎంపికఅయ్యారు. రాయలసీమ నుండి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక అయిన పీఎస్ డేవిడ్‌రాజ్ ప్రొద్దుటూరు హెడ్ పోస్టాపీసులో సీపీసీ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఉద్యోగ సంఘ ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర నిర్వహిస్తూ రాష్ట్ర స్థాయిలో కార్యదర్శిగా ఎన్నిక అయిన సందర్భంగా ప్రొద్దుటూరు డివిజన్ తపాల శాఖ ఉద్యోగులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

అంధులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక వీరనారాయణస్వామి ఆశ్రమంలో గురువారం అంధులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. తొండూరు మండలం మల్లేల గ్రామనాకి చెందిన కుడుమల శివసిద్దారెడ్డి తృతీయ వర్ధంతిని పురస్కరించుకుని ఆయ కుమారుడు జయతేజారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రామలక్ష్మణ్‌రెడ్డి, దాదావలి, గణేష్, ఆశ్రమ నిర్వాహకులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ సమస్యలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సి.ఎస్.ఎస్.ఆర్ అండ్ ఎస్.ఆర్.ఆర్.ఎమ్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గురువారం క్యాన్సర్ నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. భారతి సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో కౌన్సిలర్ సుధా స్టాఫ్ నర్స్ చిన్న సుబ్బమ్మలు విద్యార్థులకు క్యాన్సర్ కు సంబంధించిన వీడియో ద్వారా మరియు ఫోటోల ద్వారా క్యాన్సర్ నివారణపై అవగాహన కలిగించారు. అంతేకాకుండా చిన్న చిన్న జాగ్రత్తలు పాటించటం ద్వారా క్యాన్సర్ ను ముందుగానే గుర్తించవచ్చు అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.పల్లా కృష్ణ మాట్లాడుతూ క్యాన్సర్ ధూమపానం, మద్యపానం పొగాకు ఉత్పత్తులు ఎక్కువగా వాడడం వల్ల వస్తుంది అని యువతీ యువకులు వాటి బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సీనియర్ ఆఫీసర్ సి.అయ్యవారు మరియు అశోక్ మాట్లాడుతూ క్యాన్సర్ అనేది ప్రాణాంతక వ్యాధి అని అది చిన్నతనంలోనే రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా విద్యార్థులు మాదకద్రవ్యా లకు దూరంగా ఉండాలని ప్రసంగించారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుంటాం

- త్యాగాలతో నిర్మించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను అడ్డుకుంటాం
- దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో వైసిపి పాలనకు చరమగీతం పాడండి
- బస్సు యాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఓబులేసు పిలుపు

విశాలాంధ్ర - కమలాపురం : రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు కేంద్రంలో ఉన్న అనేక ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని 32 మంది ప్రాణ త్యాగాలతో నిర్మితమైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ అడ్డుకుంటామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఓబులేసు, జి.ఈశ్వరయ్యలు అన్నారు. రాష్ట్రాన్ని రక్షించుకుందాం! దేశాన్ని కాపాడుకుందాం!! నినాదంతో ఆగస్టు 17 విశాఖపట్నంలో ప్రారంభమైన బస్సు జాత గురువారం నాడు కమలాపురం అడ్డ రోడ్డు వద్ద నియోజకవర్గ సిపిఐ నాయకులు కార్మికులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఓబులేసు, ఈశ్వరయ్యలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2014 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు వాగ్దానాలు ఏ ఒక్కటి అమలు చేయకపోగా రైతుల, కార్మికుల, మహిళల, విద్యార్థి, యువజనుల హక్కులను హరించే రీతిలో దుష్ట చట్టాలు చేస్తుందన్నారు. మహిళలు, దళితులు, మైనార్టీలపై దాడులు, హత్యాచారాలు, వేధింపులు అరికట్టడం లో విఫలమైంది. ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, జీవిత బీమా, బిఎస్ఎన్ఎల్, ఆయిల్, బొగ్గు, స్టీల్, విమాయాన సర్వీసులు, రైల్వేలు, రక్షణ ఉత్పత్తులు, అంతరిక్ష పరిశోధనలు వంటి వాటిని మోడీ హయాంలో ప్రైవేటికరించి కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారు. అన్నిరకాల పెట్రోల్, డిజిల్, వంటగ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా రివర్స్ పాలన సాగిస్తూ అభివృద్ధిని అటకెక్కించిందన్నారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు బిల్లులకు జగన్ ప్రభుత్వంని సిగ్గుగా మద్దతిస్తుందన్నారు. ప్రత్యేక హెూదా కడప ఉక్కు ఫ్యాక్టరీ విభజన చట్టాల హామీలను తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ నేపథ్యంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక పాలన నుండి దేశాన్ని రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ దేశ ప్రజలపైన ఉందని అందరూ సమైక్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తిరగబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గ భవాని, శివారెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చంద్ర నాయక్,పెంచలయ్య, రామకృష్ణ, సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బసిరున్నిషా, వెంకట శివ, విజయ లక్ష్మి, జిల్లా నాయకులు వలరాజు, ఏరియా కార్యవర్గ సభ్యులు జి నాగేశ్వరరావు, పి సుభాషిని, వై వెంకటరమణ, వరప్రసాద్, రామ్మోహన్ రెడ్డి, అమ్ములు, మరియమ్మ, వరలక్ష్మి, అనిత, జై కుమారి, గంగయ్య, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

కులమతాలకతీతంగా నేత్రదానాన్ని ప్రోత్సహిద్దాం

విశాలాంధ్ర-పులివెందుల: కులమతాలకతీకంగా నేత్రదానాన్ని ప్రోత్సహిద్దామని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. పట్టణ పరిధిలోని రమణప్ప పాఠశాలలో తొండూరు ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి అధ్యక్ష తన ఏర్పాటు చేసిన సమావేశంలో 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా నేత్రదానంపై కాసేపు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సంద`ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మరణాల సంఖ్య ఎక్కువగా ఉందని, నేత్రదానాల సంఖ్య ఉందని ఇందుకు నేత్రదానంపై ప్రధాన కారణం అపోహలు మాత్రమేనన్నారు. నేత్రదానంపై అపోహలు వీడి కులమతాలకు అతీతంగా నేత్రదానాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కృష్ణా రెడ్డి మాట్లాడుతూ కొన్ని వేల మంది అంధత్వంతో బాధపడుతూ బతికి ఉండగా మంచి చెడు చేసి ఉంటామని మరణం తర్వాత చేసే మంచి శాశ్వతమన్నారు. నేత్రసేకరణ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ మనిషి మరణానం తరం మట్టిలో కలిసిపోయే ఈ నేత్రదాన కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం ఒక సంప్రాయంగా అలవరచుకుకోవాలని కోరార. ఎవరైనా మరణించిన సమయంలో 996650 9354 లేదా 7093204537 సెల్ నంబర్లను సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఉపాధ్యాయులు, నేత్రనిధి టెక్నీషియన్ హరీష్, సేవాసమితి పట్టణ అధ్యక్షుడు ప్రముఖ వ్యాఖ్యాత రఫి తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : కష్టపడి ఇష్టపడే చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు అని అన్నమాచార్య ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం నాడు స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులకు ఓరియెంటేషన్ సదస్సు నిర్వహించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ర్యాగింగ్ అనేది ఉండదని, తమ కళాశాలలో నాణ్యమైన క్రమశిక్షణతొ కూడుకున్న విద్యను అందిస్తున్నామని, అందువలన విద్యార్థులు తమ కళాశాలలో అధిక సంఖ్యలో విద్యార్థులు చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. వారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించా రు. అందువలన విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు చేరుకుని తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చిన వారు అవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అని విభాగాధిపతుల ప్రొఫెసర్లు డాక్టర్ శశికుమార్, శ్రీ చందన, మురళీమోహన్, మురళీకృష్ణ, రామ్మోహన్, సివి సుబ్బయ్య, వెంకటరమణ, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్ర నేతలను కలిసిన మఠం వాసి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి, పశు సంవర్ధక మరియు మత్స్యశాఖ మంత్రి డా.సిదిలి అప్పల రాజును బ్రహ్మంగారి మఠంకు చెందిన జిల్లా మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమయ్య వారిని విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని పూలమాలలతో సత్కరించారు. అనంతరం మత్స్య కార సంఘం సమస్యలను వారి దృష్టికి తీసుకువెల్లి, జిల్లాలో ఉన్న మత్స్యకార కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి రావాల్సిన సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. వృద్ధాప్యంలో ఉన్న మత్స్యకారులకు పెన్షన్ రూ.5వేలు అందించాలని, లైసెన్స్ కలిగి ఉన్న మత్స్యకారులకు స్కూటర్‌లు, వాహణాలు అందించాలని కోరారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెల్లి సమస్యలను పరిష్కరించేదుకు కృసి చేస్తానని వారు తెలిపినట్లుగా ఆయన తెలిపారు.

స్వచ్ఛందంగా రక్తదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ ఉమర్ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసు పత్రిలోని బ్లడ్ బ్యాంక్‌లో ఇమామ్ బాషాతో స్వచ్ఛందంగా రక్తదానం చేయించారు. రక్తదానం చేసిన ఇమామ్ బాషాను అధ్యక్షులు ఉమర్ అభినందిచారు. ఈ సందర్భంగా ఉమర్ మాట్లాడుతూ రక్తదానం అనేది అన్ని దానాల్లో కెల్ల మహాదానమని, ఆపద సమయంలో, రోడ్డు ప్రమాదాల్లో ఎందరికో రక్తం అవసరం ఉంటుందని అలాంటి వారికి రక్తదానం చేయడం వలన వారి ప్రాణాలను నిలబెట్టిన వారమవు తామని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో దాతలు ఇచ్చే రక్తం ప్రాణాలను నిలబెడు తుందని తెలిపారు. ఒకరు దానం చేసే రక్తం మరొకరికి ప్రాణదానం అవుతుందని అన్నారు. రక్తం కొరత వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని అటువంటి వారికి రక్తదాతలు ఇచ్చే రక్తం సంజీవని అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆరో గ్యం మరింత మెరుగ్గా ఉంటుందని అన్నారు. అనంతరం డా.ప్రసన్న సర్టిఫికెట్‌ను అందచేశారు. రక్తదానం చేయువారు మరియు అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాలి అనే వారు 80740 33598 అనే నంబరుకు సంప్రదించాలని ఉమర్ పేర్కొన్నారు.

4నుండి సదరం క్యాంపులు

విశాలాంధ్ర -కడప : జిల్లాలోని ప్రభుత్వ ఆసుప త్రుల్లో సెప్టెంబరు 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రత్యేక సదరామ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు డిస్ట్రిక్ట్ కో- ఆర్డినేటర్ హాస్పిటల్స్ సర్వీసెస్ డాక్టర్ వై. హిమదేవి గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ సదరమ్ క్యాంపులను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 4వ తేదీ నుండి 9 వతేదీ వరకు జిల్లాలోని ప్రొద్దుటూ రు, కమలాపురం, జమ్మలమడుగు, పులివెందుల, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్), మైదుకూరు, బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సదరమ్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. వినికిడి లోపం, అవయవాల వైకల్యం, అంధులు, మానసిక మాద్యం కలిగిన వారు ఈ క్యాంపుల్లో పాల్గొని సర్టిఫి కెట్స్ పొందాలని డాక్టర్ వై హిమదేవి కోరారు. ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ సదరా మ్ క్యాంపులను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే స్థానిక ఆర్.డి.ఓలు, తహశీల్దార్లు, ఎం.పి.డి..ఓలు అర్హులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు.

కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి: ఎస్టీయు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఇచ్చిన హామీ మేరకు కెజిబివిలు, ఎంఇవో ఆఫీసులు, పాఠశాలల యందు పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యు లర్ చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు నిర్వహించిన ఒక సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని చెప్పి,ఇపుడు కేవలం కొంత మందిని మాత్రమే రెగ్యులర్ చేస్తామని చెప్పడం సరికాదన్నారు. ముఖ్యంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న కెజిబివిల యందలి స్పెషల్ ఆఫీసర్లు, సిఆర్టిలు చక్కగా పనిచేస్తూ,మంచి సత్ఫలితాలు సాధిస్తున్నప్పటికీ వారిని రెగ్యులర్ చేయడం కానీ లేదా ఎంటిఎస్ వర్తింపజేయకపోవడం కానీ అన్యాయమన్నారు. అదే విధంగా మండల విద్యాశాఖాధికారి కార్యాలయాలలో పనిచేస్తున్న ఎంఐఎస్ లు,కంప్యూటర్ ఆపరేటర్లు,సిఆర్ ఎంటీ లు తమ శక్తికి మించి విద్యాభివృద్ధికి కృషి చేస్తుంటే,వారిని రెగ్యులర్ చేయకుండా విస్మరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వీరి విషయంలో సానుకూలంగా స్పందించి, రెగ్యులరైజ్ చేసే కాంట్రాక్టు ఉద్యోగుల జాబితాలో స్పెషల్ ఆఫీసర్లు, సీఆర్టీలు, ఎంఐఎస్ లు,కంప్యూటర్ ఆపరేటర్లు, సీఆర్ ఎంటీ లను చేర్చాలనీ,అలా చేయని పక్షంలో వారితో కలిసి సంఘ పక్షాన ఉద్యమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కె.పుల్లయ్య, కె.వెంకటసుబ్బయ్య, బి.సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, జయరామిరెడ్డి, వెంకటరామయ్య, బాలచెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణుల 'యువగళం' సంబరాలు
200 కొబ్బరికాయలు సమర్పణ- ఉత్సాహంగా మిఠాయిలు పంపిణీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200రోజులకు చేరుకున్న నేపథ్యంలో గురువారం స్థానిక నాలుగురోడ్ల కూడలిలో ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. తొలుత నారా లోకేష్ చిత్రపటానికి గుమ్మడికాయతో దిష్టి తీశారు. అనంతరం 200 కొబ్బరికాయలను సమర్పించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోని 15 జిల్లాలలో 77 నియోజకవర్గాల మీదుగా 2709 కిలోమీటర్ల మేర సుదీర్ఘ పాదయాత్రను పూర్తి చేసుకోవ డం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. తెలుగు ప్రజల ఆదరాభిమానాలతో ప్రజా సమస్యల ను తెలుసుకుంటూ వాటి పరిష్కారంపై భరోసానిస్తూ లోకేష్ పాదయాత్ర కొనసాగుతున్న తీరు భవిష్యత్‌లో రాష్ట్ర అభివృద్ధికి సంకేతంగా నిలుస్తుందని ఆ పార్టీ శ్రేణులు పసుపుల రమేష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, శ్రీనివా సులు వ్యాఖ్యానించారు. పాదయాత్ర ఇలాగే నిర్విఘ్నంగా కొనసాగాలని తాము భగవంతుని ప్రార్థించామని వారు వివరించారు. నరదిష్టి తగలకుండా ఉండేందుకే లోకేష్ చిత్రపటానికి గుమ్మడికాయతో దిష్టి తీశామన్నారు. జరగబోవు ఎన్నికల్లో జమ్మలమడుగు నియోజకవర్గంలో టీడీపీ జెండాను ఎగురవేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. అనంతరం వారు నాలుగురోడ్ల కూడలిలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఇదే సమయంలో బస్సు యాత్ర పేరిట వచ్చిన సీపీఐ నేతల బృందానికి ఎదురేగి తమ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో పులికొండ కృష్ణయ్య, రవీంద్రారెడ్డి, చిన్నసేన్, బాలు, మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టి.కాంగ్రెస్‌నేత భట్టికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-వేంపల్లె: తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు భట్టి విక్రమార్క్‌కు గురువారం వేంపల్లె నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. తిరుపతి వెళ్తున్న భట్టి వేంపల్లె ఇడుపులయ వైఎస్సార్ ఘాట్‌ను సందర్శించేందుకు వెళ్తున్న సమయంలో ఆయనకు వేంపల్లెలో ఘటన స్వాగతం లభించింది. అనంతరం ఆయన ఇడుపులపాయకు బయలుదేరి వెళ్లారు. భట్టికి ఘనస్వాగతం పలికిన వారిలో పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి నాయకులు నజీర్ అహ్మద్, బండి జకరయ్య, కమలమ్మ, ప్రభాకర్, పాలగిరి శివ, గంగాధర్, రామకృష్ణ, డాక్టరు సుబ్రమణ్యం, చీకటి చార్లెస్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులు దుర్మరణం

విశాలాంధ్ర-పులివెందుల: రోడ్డు ప్రమాదంలో దంపతులు దుర్మరణం చెందిన సంఘటన గురువారం పులివెందుల పట్టణ శివార్లలో చోటు చేసుకుంది. వివరాలిలావున్నాయి. పులివెందుల పట్టణంలో కానేపల్లికి చెందిన ఊడవగండ్ల వలి, రమీజా భార్య భర్తలు ఇరువురు కుమారుడితో కలిసి పులివెందు లకు బైకుపై బయలుదేరారు. వీరి కుమారుడు బాలకులాయప్పను వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి చేరుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో నూత నంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణదేవాలయం (రింగ్‌రోడ్డు) సమీపంలో రోడ్డు దాటుతుండగా స్కార్పియో బైకును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వలి అక్కడిక్కడే మృతి చెందగా భార్య రమీజా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృది చెందారు. వీరికి ఇరువురు కుమారులు ఉన్నారు. తల్లిదండ్రులు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో ఇరువురు కుమారులు అనా థలయ్యారు. ఈ సంఘటన కానేపల్లి గ్రామస్థులను కలిచివేసింది. రమీజా, వలి ప్రమాదంలో మృతి చెందారన్న విషయంలో తెలియడంతో గ్రామంలో విషాదచాయలు అలముకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

సాంకేతికతతో విద్యాబోధన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మారుతున్న కాలానుగుణంగా ఉపా ధ్యా యులు సాంకేతికతతో విద్యాబోధన చేయడం ద్వారా విద్యార్థులను అందుకు అనుగుణంగా సిద్దంగా చేయాలని విద్యాశాఖాధికారులు శివ ప్రసాద్, వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. మండల పరిధిలోని పోట్ల దుర్తి, స్థానిక బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు మరియు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు బోధనా నైపుణ్యాల పెంపుపై రెండు రోజుల పాటు సమావేశాలు జరిగాయి.ఈ సంద ర్భంగా విద్యాధికారులు మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పచ్చదనం పెంపుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా కొనసాగుతున్న పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు.

దున్నూతల వారి పెళ్లి సందడిలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అట్లూరు : కడప పట్టణం మేడా రఘునాథరెడ్డి కన్వెన్షన్ హాలులో జరిగిన అట్లూరు మండలం కొండూరు కోట పాడు కాలనీ గ్రామానికి చెందిన కువైట్ ఎన్ఆర్ఐ, వైసీపీ మండల నాయకుడు దున్నూతల రాజగోపాల్‌రెడ్డి సోదరుడు బాలకృష్ణారెడ్డిల చిన్న కుమార్తె లీలా రాణి, శశిధర్‌రెడ్డిల వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్సీ డీసీ గోవిం దరెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డా.సుధ, కువైట్ సేక్‌తో పాటు టీటీడీ బోర్డు చైర్మన్ మాసీమ బాబు తదితరులు హాజరై నూతన వధూవ రులను ఆశీర్వదిం చారు. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు కువైట్ సేక్‌ను పరిచయం చేసుకొని దేశం కాని దేశం నుండి తన స్నేహితుడైన దున్నూతల రాజ గోపాల్‌రెడ్డి కుమార్తె వివాహ వేడు కలకు హాజరుకావడం సంతోషాన్నిచిందన్నారు. ఈ కార్యక్రమం కరెంటు రమణా రెడ్డి, మాజీ జడ్పీటీసీ అం దూరి రామకృష్ణారెడ్డి, మాధవరెడ్డి, పోతిరెడ్డి రెడ్డయ్య, మల్లికార్జునరెడ్డి, కువైట్ పల్లెం నరసారెడ్డి, బోవిళ్ల కృష్ణారెడ్డి, రెడ్డిపల్లె సర్పంచ్ నాగం నరసారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, అగ్రహారం నరసారెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర అన్నమయ్య జిల్లా



సిపిఐ బస్సు యాత్ర పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం సిపిఐ బస్సు యాత్ర పోస్టర్లను విడుదల చేసినట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలను చైతన్యం చేయడానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో దేశాన్ని కాపాడండి రాష్ట్రాన్ని రక్షించండి అనే నినాదంతో బస్సు యాత్రను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ బస్సు యాత్ర సెప్టెంబర్ 6న అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణానికి చేరుకుంటున్న సందర్భంగా బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు వీరభద్ర, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ స్టేడియం పనులను వేగవంతం చేయండి

- అక్టోబర్ 2కు అత్యంత సుందరంగా స్టేడియం పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: క్రికెట్ స్టేడియం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబందిత అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి పట్టణంలోని శివారు ప్రాంతమైన నక్కవాండ్లపల్లి సమీపంలో జరుగుతున్న క్రికెట్ స్టేడియం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... అక్టోబర్ 2 కల్లా క్రికెట్ స్టేడియం అన్ని హంగులతో అత్యంత సుందరంగా పూర్తి చేయాలని పనుల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. క్రికెట్ స్టేడియం వరకు రోడ్డు నిర్మాణ పనులు, ఆర్చి నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. స్టేడియం నందు చూపరులను ఆకట్టుకునేలా మొక్కలు విరివిగా నాటి పచ్చదనాన్ని పెంపొందించాల న్నారు. మైదానం చుట్టూ నీడనిచ్చే పెద్ద పెద్ద మొక్కలను నాటలన్నారు. దాదాపు 32 ఎకరాలలో నిర్మించే స్టేడియం నిర్మాణ పనులన్నీ నాణ్యతతో మన్నికగా ఉండేలా చేపట్టాల న్నారు. రోడ్డు నిర్మాణం, స్టేడియం సరిహద్దుల చుట్టూ ఫెన్సింగ్ నిర్మాణం ఏర్పాటు తదితరాలపై రెవిన్యూ, ఆర్అండ్బి, అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రికెట్ స్టేడియంలో కలియతిరిగి పిచ్ నిర్మాణం, అక్కడ నిర్మిస్తున్న గదులను పరిశీలించి శరవేగంగా స్టేడియం పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. స్టేడియం మొత్తం రైన్ గన్ తో తడిపి ఎత్తు పల్లాలు లేకుండా చూడాల న్నారు. రెవిన్యూ, ఆర్అండ్బి, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేసి అన్నమయ్య నూతన జిల్లాలో మంచి క్రికెట్ స్టేడియం నిర్మాణానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ సాధవరెడ్డి, డిఈ వెంకటసుబ్బయ్య, తహసిల్దార్ ప్రేమంత్ కుమార్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డుపై దాడి.. కేసు నమోదు

విశాలాంధ్ర -రామసముద్రం: హొంగార్డుపై దాడి చేయడంతో కేసు నమోదు చేసినట్లు రామసముద్రం ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ పెద్ద కురపల్లి పంచాయతీ తిరుమలరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సత్యప్ప గుంతల పేట గ్రామానికి చెందిన నారాయణ స్వామికి లక్ష 25 వేల రూపాయలు అప్పుగా ఇచ్చాడు. అతను తీసుకున్న డబ్బు ఇవ్వకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో విచారణ నిమిత్తం నారాయణస్వామిని పోలీస్ స్టేషన్కు పిలవగా అతనితో పాటు అతని భార్య మునిరత్నమ్మ ఇద్దరు వచ్చారు. తమ వద్ద ఉన్న మొబైల్ ఫోను రికార్డింగ్ చేసుకుంటూ రాగా గమనించిన హొంగార్డ్ అర్చన రికార్డ్ ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించింది. రికార్డు చేయకుండా మొబైల్ ఫోన్ తీసుకునేందుకు ప్రయత్నించగా నారాయణ స్వామి భార్య మునిరత్నమ్మ ఇద్దరు హొంగార్డు అర్చన పై దాడి చేసి గాయపరిచారు. వీరిపై 332-33 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

పీలేరులో టీడీపీ విజయం సాధిస్తుంది

విశాలాంధ్ర-పీలేరు: -చౌడేశ్వరి అమ్మ వారిఆశీస్సులతో పీలేరులో టీడీపీ జెండా ఎగరడం తథ్యమని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కోటపల్లి బాబురెడ్డి అన్నారు. గురువారం పీలేరు మండలం ఎర్రగుంట్ల పల్లి పంచాయతీ తిరుపతి రోడ్డులో చౌడేశ్వరి అమ్మ వారి ఆలయప్రారంభం జరిగింది. ఈ సందర్భంగా తోగట క్షత్రియ సంఘం వారు రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి కోటపల్లి బాబురెడ్డి, ఎర్రగుంట్ల పల్లి తెలుగుదేశం నాయకుడు అమరనాథ రెడ్డిలను వారు ప్రత్యేకంగా ఆహ్వానించారు. అనంతరం ఇరువురిని ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

వెంకటేశ్వర ఆలయానికి రూ.1లక్ష 116లు విరాళం

విశాలాంధ్ర -సుండుపల్లి : మండల కేంద్రానికి సమీపంలోని ఏటిగడ్డరాచపల్లి వద్ద భారీ అంచనాలతో నిర్మిస్తున్న కలియుగ ప్రత్యక్ష దైవమైన వెంకటేశ్వర స్వామి ఆలయానికి జి రెడ్డివారిపల్లెకు చెందిన రాయపాటి జయరామయ్య వారి కుటుంబ సభ్యులు ఒక లక్షా 116 రూపాయల విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఏటిగడ్డరాచపల్లి వాస్తవులు తమ గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాలని దృఢ సంకల్పంతో ఆగ్రామ ఎన్నారైల ద్వారా దాతల సహాయంతో భారీ అంచనాలతో వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మిస్తున్నారు. దీంతో దాతలు సహాయం చేయాలని సూచించడంతో జయరామయ్య కుటుంబ సభ్యులు విరాళాన్ని అందజేశారు. దీంతో వారికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు రామ గంగరాజు, రెడ్డయ్య రాజు, రెడ్డప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు . ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో నిర్వహించిన పరీక్షల్లో విద్యార్థుల ప్రగతి ప్రోగ్రెస్ కార్డులో నమోదు చేశామన్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని కార్డులో నమోదు చేశామన్నారు. మార్కులు హాజరు శాతాన్ని పరిశీలించి సంతకాలు చేసి తిరిగి పాఠశాలకు పంపాలన్నారు.

టీడీపీ సంఘీభావ పాదయాత్ర విజయవంతం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : యువగళం పేరుతో తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన మహా యువగళం పాదయాత్ర గురువారం నాటికి దిగ్విజయంగా 200వ రోజుకు చేరుకున్న శుభ సమయంలో రైల్వేకోడూరు పట్టణంలో టిడిపి ప్రధాన కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు యువగళం జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. సంఘీభావ పాదయాత్ర టిడిపి కార్యాలయం నుండి ప్రారంభమై రైల్వేస్టేషన్ రోడ్డు,జగడంపల్లి, వినాయక నగర్, వెంకటేశ్వరపురం, నరసరాంపేట మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా కస్తూరి మాట్లాడుతూ 27 జనవరి 2023లో చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గ కేంద్రం నుండి తల్లిదండ్రుల ఆశీస్సులతో నారా లోకేష్ యువగళం పాదయాత్ర అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభిం చారన్నారు. లోకేష్ డబుల్ సెంచరీ కొట్టి రాష్ట్రంలో చరిత్ర సృష్టించారన్నారు.వైసిపి దుష్ట పాలనను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాలనపై సంధించిన విమర్శనాస్త్రాలుతో స్థానిక ప్రజలు ఈలలు,కేకలు చప్పట్లలతో అప్రాంతమంతా దద్దరిల్లిపోయింది. వేలాదిమంది తెలుగుతమ్ముళ్లు తరలివచ్చి సంఘీ భావ పాదయాత్రలో పాల్గొన్నారు. సంఘీభావ పాదయాత్ర సక్సెస్ కావడంతో కస్తూరి తన సత్తా చాటుకున్నారు. .కమతం నాగరాజు, పులెల రమేష్ బాబు,కొమ్మా శివ, పోకల మణి, నీలకంఠయ్య, మద్దిన గిరినాయుడు, యర్రగుండ్ల జయప్రకాష్,గజ్జల రమణారెడ్డి, నాగినేని వెంకటరమణ, నాగరాజచౌదరి, నార్జాల హేమరాజ్, పోతురాజు నవీన్, గ్రంధి బాలసుబ్రమణ్యం, ఆకేపాటి సుకుమార్ రెడ్డి,మిట్టవీది మధు, తేనేపల్లి చిన్న, దుద్యాల జయచంద్ర, అనితదీప్తి, కటికం సునీత, మెహతా బేగం,తులసి వెంకటేశ్వర్లు, శశివర్ధన్, నాగరాజు, వలిమి కుమార్, సాలాపక్షి చంద్రశేఖర్,గుర్రంపాటి మణి తదితరులు తెలుగుదేశం జెండాలు, యువగళం జెండాలు పట్టుకుని హొరెత్తించే నినాదాలు చేస్తూ సంఘీభావ పాదయాత్రలో పాల్గొన్నారు.

మిట్స్‌లో వెబ్ డెవలప్‌మెంట్‌పై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లి: కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరిం గ్ విభాగము వెబ్ డెవలప్మెం ట్ పై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిట్స్ కళాశాల పూర్వ విద్యార్థి ఏం. పురుషోత్తం రెడ్డి, ఫ్రంట్ ఎండ్ డెవలపర్, ఒరాకిల్, బెంగళూరు పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ వెబ్ డెవలప్మెంట్ పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని అన్నారు. వెబ్ డిజైనింగ్ అనేది వెబ్ ద్వారా వినియోగదారుకు అందించబడే ఒక వెబ్ పేజీ అని, వెబ్సైట్ లేఅవుట్ను సృష్టించడం మరియు కంటెంట్, చిత్రాలను జోడించడం ఇందులో ముఖ్యమైనవని ఆయన అన్నారు. వెబ్సైట్ డిజైన్లో క్లయింట్ అవసరాల విశ్లేషణ, వినియోగం, కాన్సెప్ట్ క్రియేషన్, లేఅవుట్ డిజైనింగ్ మొదలైనవి వెబ్ బ్రోవసేర్ ద్వారా ఓపెన్ చేయబడతాయని ఆయన అన్నారు. జాబ్ ఇంటర్వ్యూలకి ప్రతి ఒక్కరు వారి స్కిల్స్ ను పెంపొందించుకొని హాజరు అవ్వాలని అన్నారు. ప్రతి ఒక్కరు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో వ్యవహరించాలి అని, సబ్జెక్టుమీద మంచి పట్టును ప్రదర్శించాలి అన్నారు. కార్యక్రమం లో కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కల్పన, కోఆర్డినేటర్ షాయిజ్, అలుమ్ని కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్ లు పాల్గొన్నారు.

గంజాయి విక్రేతలు అరెస్ట్

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: మదన పల్లె మండలం తట్టివారిపల్లె కూడలిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి వారి నుంచి రెండు కిలోల సరుకు స్వాధీనం చేసుకున్నట్లు మదనపల్లి డిఎస్పీ కేశప్ప, తాలూకా సీఐ సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని మంజు నాథ కాలనీకి చెందిన పూల సంతోష్ అలియాస్ సంతు, అక్కినేపల్లి శివలు విశాఖ జిల్లా మన్యం నుంచి అక్రమంగా గంజాయిని మదనపల్లికి తీసుకువచ్చి విక్రయించే వారన్నారు. వీరితో పాటు మరికొందరు కూడా గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం అందిందని చెప్పారు. కాగా గురువారం తట్టివారిపల్లె కూడలిలో గంజాయి విక్రస్తుండగా అందిన సమాచారం మేరకు తాలూకా పోలీసులు దాడులు నిర్వహించారు. ఇందులో పట్టుబడిన నిందితుల వద్ద రూ 20 వేల విలువచేసే రెండు కిలోల గంజాయి సీజ్ చేసి, నిందితులను రూరల్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి విచారణ అనంతరం వారిపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసమని తెలిపారు.

గ్రూప్1,2 ఖాళీల సంఖ్య పెంచాల్సిందే: సీపీఐ

విశాలాంధ్ర- పీలేరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏపీపీఎస్సీ గ్రూప్ 1కి 89 గ్రూప్ 2కి 508 లకు మాత్రమే ఆర్థిక శాఖ ఆమోదం తెలపడం దుర్మార్గమనీ గ్రూప్ 1 లో 500గ్రూప్ 2లో 2500 పై చిలుకు ఖాళీలు ఉన్నాయని ఖాళీలు అన్నింటినీ భర్తీ చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టీ ఎల్ వెంకటేష్ డిమాండ్ చేశారు గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన ఏపీపీఎస్సీ గ్రూప్ 2 నోటిఫికేషన్ ఒకసారి కూడా ఇవ్వలేదని గ్రూప్ 2 నోటిఫికేషన్ కోసం లక్షలాదిమంది నిరుద్యోగులు కోచింగ్ సెంటర్లలో హాస్టల్లో రూమ్లలో ఉంటూ సన్నద్ధమవుతూ ఉన్నారని ఇప్పుడు కేవలం 508 ఉద్యోగాల భర్తీకే ఆర్థిక శాఖ ఆమోదం తెలపటం నిరుద్యోగులను తడి గుడ్డతో గొంతు కోయటమేనన్నారు. మే నెలలో గ్రూప్ 1,2 లో 1000 పైగా ఖాళీలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపి ఇప్పుడు అడ్డుకట్ట వేయటం ఏమిటని ప్రశ్నించారు. ఏపీపీఎస్సీ గ్రూప్ 1,2 ఉద్యోగాలూసంఖ్య పెంచి భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో నిరుద్యోగుల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు .

ఘనంగా రాఖీ పండుగ

విశాలాంధ్ర- మదనపల్లి: చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ముత్తు ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు చిన్నారులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని తీపి మిఠాంఇలు తినిపించి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రాఖీ పౌర్ణమి గురించి పిల్లలకు తెలియజేశారు. ప్రపంచ దేశాల్లో భారతదేశానికి సంస్కృతికి సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని మనం చేసుకునే ప్రతి పండుగలో ప్రతి ఉత్సవంలో కూడా మనిషి సమాజంలో ఎలా జీవించాలి దైనందిన జీవితంలో ఒకరికొకరు ఎలా చేదోడు వాదోడుగా ఉండాలి అనే విషయాలు మన పండుగలు తెలియజేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ ఎం.పీ ఆనందన్, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ జి వి ఎస్ బాబు, సంస్థ జనరల్ సెక్రెటరీ మరియు ప్రిన్సిపల్ ఏ కవితా రాణి, కోశాధికారి గిరిజమ్మాల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ యోగేష్ బాబుకు ఎక్సలెన్స్ అవార్డు

విశాలాంధ్ర -పీలేరు: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జర్నలిజం మరియు మాస్ కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ చెందిన డాక్టర్ యోగేష్ బాబు తుంగా కు యుడోక్సియా రీసెర్చ్ సెంటర్ ఇండియా మరియు యుడోక్సియా రీసెర్చ్ యూనివర్సిటీ యుఎస్ఎ సయుక్తంగాఆగష్టు 30 గౌహతి అస్సాం రాష్ట్రం నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన రాయల్ గోల్డెన్ ఫెలో మరియు రాయల్ గోల్డెన్ అవార్డు వివిధ రంగంలో విశేష కృషికి గాను అకడమిక్ లీడర్షిప్ రంగంలోను, టీచింగ్, రీసెర్చ్ కాంట్రిబ్యూషన్ రంగంలో గాను జర్నలిజం మరియు మాస్ కమ్యూనికేషన్లో కు ప్రతిష్టాత్మకమైన ఇంటర్నేషనల్ రీసెర్చ్ కౌన్సిల్ ఆఫ్ యూడోక్సియా రీసెర్చ్ సెంటర్, యుడోక్సియా, రాయల్ గోల్డెన్ ఫెలో మరియు రాయల్ గోల్డెన్ అవార్డు "జి. సుబ్రమణ్య అయ్యర్ ఎక్సలెన్స్ అవార్డు" ను ప్రదానం చేశారు.

ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన ఇండియా

విశాలాంధ్ర -రామాపురం : చంద్రయాన్ 3 విజయ వంతంతో శాస్త్ర సాంకేతిక రంగంలో భారతదేశం ప్రపంచా నికి ఆదర్శంగా నిలిచిందనే మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు అన్నారు. మండలంలోని నీలకంఠారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం చంద్రయాన్ 3 విజయవంతం పై విద్యార్థులలో దేశభక్తి పెంపొందిం చడానికి భారత శాస్త్రవేత్తలు కృషిని అభినందిస్తూ విద్యా ర్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ప్రోత్స హించడానికి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తెలుగు ఉర్దూ పాఠశాలల హెడ్ మాస్టర్లు సుజాతమ్మ హిలా ల్ అహ్మద్ తెలుగు మీడియం పాఠశాల పిడి నరేంద్ర కుమార్ రెడ్డి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేడుకగా రక్షాబంధన్

విశాలాంధ్ర రాజంపేట: రాజంపేట పట్టణ కేంద్రంలో గురువారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నా రు. సమీపంలోని ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. అనంతరం అన్న చెల్లెలకు అనుబంధం గా కుటుంబంలో ఉన్నటువంటి సోదరీమణులు తన సోదరులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మరికొందరు సోషల్ మీడియాలో తమ బంధువులకు, స్నేహితులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అంతే కాకుండా ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రణయ్దీప్, ప్రణీత, కళ్యాణి, ఏస్తే రాణి తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో సకలజనుల సంక్షేమం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవ రత్నాలతో సకలజనుల సంక్షేమం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు.గురవారం ఓబనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని సచివాలయం-1 పరిధిలోని హరిజనవాడ, అరుంధతివాడలలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సచివాలయ వ్యవస్థతో పరిపాలన ప్రజలకు చేరువైందన్నారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి జగనన్న పథకాలకు సంబంధించిన బుక్ లెట్ అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. ఈ అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, తాహశీల్దారు బి రామమోహన్, ఎంపిడిఓ జాషువా,జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, జిల్లా కో ఆప్షన్ నెంబర్ వైఎస్ అన్వర్ భాష, సర్పంచ్ శ్రీరాం వినోద్, కోడూరు ఉపసర్పంచ్ తోట శివసాయి,పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, వైసిపి ట్రేడ్ యూనియన్ నాయకులు కొప్పల శంకరయ్య, భూంపల్లి నాగరాజు, కరీముల్లా, అహమ్మద్ ఆజాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఇ కెవి రమేష్, వెలుగు ఎపిఎం రవికుమార్,సిసి పంకాయల మహేష్, యానిమేటర్ గంగాదేవి, ధనంజయ, సుంకేసుల భాష, ఈశ్వరయ్య, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

వార్డులలోని సమస్యలను పరిష్కరించుకోవాలి

మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ

విశాలాంధ్ర-మదనపల్లె : తమ వార్డులలో కౌన్సిలర్లు ప్రత్యేక దృష్టి సాధించి వార్డులలోని సమస్యలను పరిష్కరించు కోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ నందు పర్సన్ అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చైర్పర్సన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలన్నారు. అంతేకాకుండా రానున్నది వర్షాకాలం కాబట్టి దోమల బెడద ఎక్కువగా ఉండి, ప్రజలు అనారోగ్య బారిన పడే అవకాశం ఉందని, వార్డులలో పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. కౌన్సిలర్లు వార్డుల్లోని సమస్యలపై తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం అజెండాలోని అంశాలను చదివి వినిపించడంతో కౌన్సిలర్లు అందరూ ఆమోదించారు . సమావేశంలో వైస్ చైర్మన్ జింక వెంకటాచల పతి, నూర్ ఆజాం, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కళాకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది

విశాలాంధ్ర-రాయచోటి: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కళాకారులను ప్రభుత్వం గుర్తించి అన్ని విధాల ఆదుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వ అకాడమీ డైరెక్టర్ శ్రీమతి బండారు లక్ష్మి దేవి పేర్కొన్నారు. గురువారం రాయచోటిలోని సాయి శుభా కళ్యాణ మండపంలో ఆల్ ఇండియా కళారంగం వ్యవస్థాపక అధ్యక్షులు మాడుగుల సుధీర్ ఆధ్వర్యంలో కళాకారుల సమావేశం నిర్వహించారు. గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం కళాకారులకు గుర్తింపు కార్డులు అందిస్తామని చెప్పడం జరిగిందని అందులో భాగంగా రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ శ్రీమతి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ప్రభుత్వ గుర్తింపు కళాకారుల కార్డులను ముద్రించి రాష్ట్రవ్యాప్తంగా అందించడానికి కృషిలో భాగంగా ఉమ్మడి కడప జిల్లా లో దాదాపు 1000 మందికి ప్రస్తుతం గుర్తింపు కార్డులు అందిస్తు న్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు మాడుగుల సుధీర్ ,కడపజిల్లా అధ్యక్షులు బద్వేలు రవితేజ,రంగస్థల కళాకారుడు తుమ్మల హరినాథ్, ఉపాధ్యక్షులు బసిరెడ్డి పోలిరెడ్డి కోశాధికారి వై.గురివి రెడ్డి శంకర్ ,రాయలసీమ కో ఆర్డినేటర్ నగిరిమడుగు ప్రసాద్ ,సధుం మల్లికార్జున , రాయచోటి సభ్యులు సీని యర్ కళాకారులు భాస్కర్ రెడ్డి ,మందా రామకృష్ణ , ,బత్తుల రెడ్డి ,చిన్న గొల్ల రవి ,జె.సురేంద్ర ,నాగయ్య , శ్రీను ,శ్రీరాములు,చంద్ర మోహన, లక్ష్మీదేవి, రెడ్డెమ్మ ,ఆదెమ్మ తదితర కళాకారులు పాల్గొన్నారు.

నేడు శిల్పారానికి శంకుస్థాపన

విశాలాంధ్ర. రామాపురం: బండపల్లిలో జాతీయ రహదారి సమీపంలో గల ఎదురుగా నేడు శుక్రవారం జిల్లా కలెక్టర్ గిరీశా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి లు శిల్పారామంకి శంకుస్థాపన చేయను న్నట్లు కేపిఆర్ కనెక్షన్ యాజమాన్యం పెంచల్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు అధికారులు హాజరుకావాలని అభిప్రాయపడ్డారు.

జగన్ దుష్ట పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

యువగలం సంఘీభావ పాదయాత్రలో ధ్వజమెత్తిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-గాలివీడు: ప్రస్తుతం రాష్ట్రంలో సాగున్న జగన్ దుష్ట పాలనకు రోజులు దగ్గర పడ్డాయని ఎక్కడ చూసిన అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్నా యనని ఇసుక దందాలు ,భూ కబ్జాలలో వైసీపీ నాయకులు మునిగి తెలుతున్నారని మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి,మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ధ్వజమెత్తారు. గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువలం పాదయాత్ర 200 రోజు పూర్తి చేసుకున్న సందర్భంగా అందుకు సంఘీభావంగ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మండల కేంద్ర సమీపంలోని గాలివీటి గంగమ్మ ఆలయం నుండి గేటు వరకు వేలాది మంది ప్రజలు,టీడీపీ నాయకులు ,అభిమా నులు ,కార్యకర్తల తో పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఈ నాలుగున్నర సంవత్సర కాలం లో ప్రజలకు చేసింది సూన్యం అని రాష్ట్రంలో అభివృద్ధి జాడే లేదన్నారు. .జగన్ పాదయాత్ర లో ఇచ్చిన హామీలైన సంపూర్ణ మద్యపాన నిషేధం ,ప్రత్యేక హెూద,ఉద్యోగుల సీపీస్ రద్దు వంటివి ఏమైనాయని జగన్ ను సూటిగా ప్రశ్నించారు.ఈ ప్రభుత్వం లో బీసీ ,ఎస్ సి , ఎస్ టి మైనారిటీలతో పాటు అన్ని వర్గాలు ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కాబట్టి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటి పంపడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీకి రెండు కళ్ళు అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు నెలకు రూ.1500 రూపాయిల తొ పాటు చదువుకుంటున్న ప్రతి విద్యార్థి కి సంవత్సరాని కి రూ.15000 వేల రూపాయలు మహిళల కు ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు అందచేస్తా మని రూ. 20 లక్షల మంది యువతి,యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు నిరుద్యోగులకు నెలకు రూ.3000 వేల రూపాయలు అందివ్వడంతో పాటు రైతులకు సంవత్సరానికి రూ.20000 వేల రూపాయలు అందిస్తామని పేర్కొన్నారు. లోకేష్ యువగలం పాదయాత్ర కు సంఘీభావంగా రమేష్ కుమార్ రెడ్డి ,సుగువాసి ప్రసాద్ బాబు చేపట్టిన పాదయాత్రకు ప్రజలు నీరాజనం పలికారు. గాలివీడు మండలంతో పాటు లక్కిరెడ్డిపల్లె ,రామాపురం ,సంబేపల్లె ,చిన్నమండెం ,రాయచోటి మండలాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు ,ప్రజలు వేలాదిగ తరలి వచ్చారు.గంగమ్మ ఆలయం నుంచి గేటువరకు కొనసాగిన పాద యాత్రను చూడటానికి ప్రజలు మిద్దెలు,భవనాల పై క్రిక్కిరిశారు.మార్గ మధ్యంలో మహిళలు వారికి హారతులు ఇచ్చి ,రాఖీ లు కట్టి స్వాగతం పలికారు.

మెస్సర్స్ తేజస్వీ గ్రానైట్స్

ప్రకటన

మెస్సర్స్ తేజస్వీ గ్రానైట్స్, మేనేజింగ్ పార్టనర్ శ్రీ రక్షిత్ వి జాదవ్ వారు కలర్ గ్రానైట్స్ మైనింగ్ చేయుటకు సర్వే నెం. 691 మదనపల్లి గ్రామం మరియు మండలం నందు 3.000 హెక్టార్లు గని లీజుకు భారత పర్యావరణ మరియు మంత్రిత్వ శాఖ వారి యొక్క ఎస్.ఓ. నెం. 1533 తేది : 14.09.2006కు అనుగుణంగా ఎస్ఇఐఎఎ ఆంధ్రప్రదేశ్ నుండి పర్యావరణ అనుమతి పొంది ఉన్నాము. దీనికి సంబంధించి పర్యావరణ అనుమతి పత్రం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం (appcb.ogg.gov.in) నందు లభించును.

శ్రీ రక్షిత్ వి జాదవ్
మెస్సర్స్ తేజస్వి గ్రానైట్స్

ప్రకటన

శ్రీ అనిల్ శ్రీనివాస తండ్రి బి. శ్రీనివాస రావు ఇంటి నెం. 3.2 అంతస్తు 9వ ఎ బ్లాక్ 6వ మలుపు ఫస్ట్ ఎ. మెయిన్ రోడ్డు కుమార పార్క బెంగుళూరు కర్నాటక- 560020 అయిన నేను నల్లరాయి క్వారీ చేయుటకు సర్వేనెం 691 మదనపల్లి గ్రామం మరియు మండలం అన్నమయ్యజిల్లా నందు 1.900 హెక్టార్లు గని లీజుకు భారత పర్యావరణ మరియు అటవి మంత్రిత్వ శాఖ వారి యొక్క ఎస్.నెం. 1533 తేది 14.09.2006 అనుగుణంగా ఎస్ఇఐఎఎ ఆంధ్రప్రదేశ్ నుండి పర్యావరణ అనుమతి పత్రం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం (appcb.ogg.gov.in) నందు లభించును.

ఇట్లు
అనిల్ శ్రీనివాస

ఏపీ ఎన్ఆర్‌టిఎస్ అందిస్తున్న సేవలు అభినందనీయం

---- మహ్మద్ నవాజ్ బాషా ----



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన షేక్ మహబూబ్ జాన్ అనే మహిళ 6 నెలల క్రితం తమ కుటుంబ సభ్యుల ఉజ్వల భవిష్యత్తు కొరకు కువైటీ ఇంట్లో హౌస్ మెయిడ్ పని నిమిత్తం కువైట్ వెళ్ళింది. కువైటీ ఇంట్లో అర్ధ రాత్రి వరకు పనులు చేయిం చడం కొంచెం సేపు కూడా రెస్ట్ లేకుండా పనులు చేయించడం ద్వారా అనారోగ్యానికి గురై తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న మహబూబ్ జాన్‌ని ఆసుపత్రికి తీసుకొని పోయి డాక్టర్ కు చూపిం చకుండా నిర్లక్ష్యంగా వ్యవరిస్తూ నాటకాలు చేస్తున్నావ్ అని స్పాన్సర్ (కువైటీ) రూమ్ బంధించడం ద్వారా,నేను నా కుటుంబ సభ్యులకు చూడగలుకుతాన అని భయపడి తాను అనుభ విస్తున్న బాధలను టెలిఫోన్ చేసి తల్లి తండ్రిలకు తెలపగా మహబూబ్ జాన్ తండ్రి మదనపల్లి శాసనస భ్యులు నవాజ్ బాషా దృష్టికి తీసుకొని వెళ్లి మా అమ్మాయి చనిపోయే పరిస్థితి ఉంది ఎలాగైనా మా అమ్మాయిని కువైట్ నుంచి పిలిపించండి అని ప్రాధేయ పడ్డారు.నవాజ్ వెంటనే స్పందించి ఏపీ ఎన్ఆర్పిఎస్ డైరెక్టర్ ఇలియాస్ ద్వారా ఏపీ ఎన్ఆర్పిఎస్ చైర్మన్ మేడపాటి వెంకట్ దృష్టికి తీసుకెళ్లారు. మేడపాటి వెంకట్ కువైట్ ఇండియన్ ఎంబసీ అధికారులకు మెయిల్ ద్వారా సమా చారం అందించి వైకాపా కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి కి విషయాన్ని వివరించి మహ బూబ్ జాన్ ను ఇండియా పంపే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. బాలిరెడ్డి మహబూబ్ జాన్ ను కువైటీ ఇంటి నుంచి ఎంబసీ దగ్గర తీసుకొని పోయి ఎంబసీలో షెల్టర్ ఇప్పించారు. ఎంబసీ అధికా రులు స్పాన్సర్‌కు టెలిఫోన్ చేస్తే జవాబు ఇవ్వలేదు ఆమె పాస్పోర్ట్ లేనందున అవుట్ పాస్పోర్ట్ తయారు చేయించారు. ఇండియా వచ్చేందుకు మహబూబ్‌జాన్ దగ్గర డబ్బులు లేవు కువైట్‌లో బంధువులు ఎవరు లేనందున మానవతా దృక్ బంధంతో కువైట్ కన్వీనర్ బాలిరెడ్డి 9 వేలు తన సొంత డబ్బులతో టికెట్ ఇప్పించారు.ఈ సందర్భంగా నవాజ్ మాట్లాడుతు ఏపీ ఎన్ ఆర్పిఎస్ ప్రవాసాంధ్రుల సమస్యలను పరిష్కరిస్తున్న తీరు అభినందనీయం అని నేను టెలిఫోన్ చేసి చెప్పిన వెంటనే స్పందించి నా నియోజకవర్గం పేద మహిళను సురక్షితముగా స్వగృహానికి రప్పించిన మేడపాటి వెంకట్ కి, ఇలియాస్‌కి, బాలిరెడ్డి కి ఎంబసీ అధికారులకు మదనపల్లి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. మేడపాటి వెంకట్ మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి మార్గదర్శకత్వంలో అనునిత్యం ప్రవాసాంధ్రుల సమస్యల పరిష్కారం కొరకు ఏపీ ఎన్ఆర్టిఎస్ పని చేస్తుంది అని తెలుపుతూ బాలిరెడ్డి సేవలు అభినందనీయమని మహ బూబ్ జాన్ టికెట్ కొరకు ఆర్థిక సహాయం చేసినందుకు భారత రాయబార కార్యాలయ అధికా రులకు ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ సొసైటీ ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.మహబూబ్ జాన్ మాట్లాడుతూ నేను సజీవంగా మా అమ్మ నాన్నలతో కలుస్తానే ఆశ వదిలేసి ఉన్నాను. ఏపీ ఎన్నార్ టిఎస్ సహకారంతో సురక్షితముగా గురువారం స్వగృహానికి బయలు దేరుతున్నానని ఏపీ ఎన్ఆర్టిఎస్ ద్వారా విదేశాల్లో ఉన్న మా లాంటి బాధితులను ఆదుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ,మా శాసన సభ్యులు నవాజ్ బాషాకి, మేడపాటి వెంకట్ కి, ఇలియాస్ కి, బాలిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఇండక్షన్ కార్యక్రమం



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధ వారం నాడు మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థుల కోసం ఇండక్షన్(ప్రేరణ) కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ అనంతపూర్ కళాశాల మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ టి .నారాయణ రెడ్డి మరియు విశిష్ట అతిథిగా డైట్ కళాశాల అధ్యాపకులు జనార్ధన్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ టి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ ,అంకితభావంతో తరగతి గదిలోని పాఠాలను ప్రయోగశాలల యందు నిర్ధారించుకొని తరగతి పాఠ్యాంశాలపై పూర్తి అవగాహనతో అభ్యసించాలని, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. అకడమిక్ ప్రాజెక్ట్ ను అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకొని టెక్నాలజీని ఎప్పటికప్పుడు పునఃశ్చరణ చేసుకొని సాంకేతికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేయాలని సూచించారు . జనార్దన్ రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కమ్యూనికేషన్ స్కిల్స్ పై అవగాహన పెంపొందించుకొని, బృంద చర్చలలో పాల్గొని సాఫ్ట్ స్కిల్స్ ను వృద్ధి చేసుకోవాలని తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్‌ఎం . సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కోర్సులో మొదటి సంవత్సరం నుండే ప్రతి విద్యార్థి ప్రణాళికను సిద్ధం చేసుకుని ఉత్తమ ప్రతిభ కనబరిచి ,టెక్నికల్ ప్రదర్శనలు యందు పాల్గొని వివిధ ఆవిష్కరణలను విశ్లేషించి తదుపరి నవీకరణకు శోధన చేయాలని సూచించారు. మార్కుల కోసం కాకుండా తరగతి అంశాలపై పూర్తిస్థాయిలో విషయపరిజ్ఞానాన్ని విపులంగా బోధించడమే ధ్యేయంగా ముందుకెళుతున్నామని వివరించారు . తమ కళాశాల శిక్షణ సంస్థలతోఎంఓయూ ఏర్పరచుకుని 100% ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ప్రతి సంవత్సరం అపేక్ష లాంటి టెక్నికల్ పేపర్ ప్రజెంటేషన్ మరియు సింపోజియం ద్వారా విద్యార్థుల నైపుణ్యతను మరియు సామర్థ్యాన్ని గుర్తించి ప్రోత్సాహాన్ని అందిస్తామని వివరించారు .రెండవ సంవత్సరం నుండి ఉద్యోగ అవకాశాల కోసం కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్ ,రీజనింగ్ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ,వివిధవిభాగాధిపతులు,అధ్యాపకులువిద్యార్థినివిద్యార్థులుమరియు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదు:ఎఐటియుసి



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పిం చడంలో మున్సిపల్ సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ల శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నేలపాటి శ్రీనివాసు లతో కలిసి గురు వారం రాయచోటి పట్టణంలోని మున్సిపల్ కార్మికులు ఎదు ర్కొంటున్న సమస్యలను అడి గి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పారి శుద్ధ్య కార్మికులకు కనీస అవసరాలైన గ్లౌజులు మాస్కులు కొబ్బరి నూనె సబ్బులు శానిటైజర్లు యూని ఫామ్ పనిముట్లు దాదా పు కరోనా కంటే ముందు పంపిణీ చేశారు. కానీ ఇప్పటివరకు ఏ ఒక్క కార్మి కులు గాని కనీస సౌక ర్యాలు కల్పిం చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ స్థాయి పెరుగు తున్న కార్మికులకు మాత్రం కనీస అవసరాలు సౌకర్యాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. ఇప్పటికే కార్మి కుల పిఎఫ్ సౌకర్యం పూర్తిస్థాయిలో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తక్షణం వారికి కనీస అవసరాలు అయినా గ్లౌజులు సబ్బులు, కొబ్బరినూనె మాస్కులు పనిముట్లు పంపిణీ చేయాలని లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియ సి పట్టణ కార్యదర్శి యపారాల్ల పుల్లయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ నాయకులు బి మహేష్ ,సుజాత, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌ల వినియోగం ద్వారా నాణ్యమైన విద్య

- ట్యాబ్‌లపై శిక్షణా కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి సుధాకర్



విశాలాంధ్ర-రాయచోటి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్ ల వినియోగం వలన నాణ్యమైన విద్య తోపాటు వారిలో విద్యా ప్రమాణాలు పెంపొందుతున్నాయని అన్నమయ్య జిల్లా బైజూస్ నోడల్ ఆఫీసర్ చిట్లూరి సుధాకర్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ట్యాబ్‌ల వినియోగంపై శిక్షణా కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఉపా ధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ట్యాబ్ లో ఇచ్చిన కంటెంట్ తప్ప ఇంటర్నెట్ కంటెంట్ ను అప్లోడ్ చేసేందుకు, డౌన్లోడ్ చేసేందుకు అవకాశం లేకుండా ట్యాబ్ ల సాఫ్ట్ వేర్ ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు నరసింహారెడ్డి, అసిస్టెంట్ డిస్టిక్ నోడల్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

దేశ సార్వభౌమాధికార రక్షణలో ప్రధాని మోడీ విఫలం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్



విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : భారతదేశ సార్వభౌమాధి కారంలో అంతర్భాగంగా ఉన్న అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రం, అక్సాయ్ చిన్ ప్రాంతాలు తమ వేనంటూ చైనా ప్రభుత్వం ఇటీవల అధికారికంగా ప్రకటించిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ తెలిపారు. చైనా ప్రభుత్వం చేసిన ఈ దుస్సాహసాన్ని నిలువరించడంలో కాకుండా అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర రక్షణలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ పిరికితనం ప్రదర్శిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాగా 2023 ఎడిషన్ ఆఫ్ ది స్టాండర్డ్ మ్యాప్ ఆఫ్ చైనా ను అక్కడి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని ఆరోపించారు. ఈ ప్రకారంగా భారతదేశంలోని అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న 11 ప్రాంతా లతోపాటుగా అక్సై చిన్ ప్రాంతం కూడా తమదేనంటూ, సదరు ప్రభుత్వం చైనా దేశ భూభాగంలో డిజిటల్ మ్యాపు ద్వారా చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సార్వభౌమాధికార రక్షణలో ప్రధాని మోడీ బిజెపి ప్రభుత్వం పూర్తిగా ఘోర వైఫ ల్యం చెందారని విమర్శించారు. ఈ సమావేశంలో కడపకాంగ్రెస్‌పార్టీ జిల్లాబీసీసెల్ చైర్మన్ చిన్న కుళాయప్ప తదితరులు పాల్గొన్నారు..

మెగా జాబ్ మేళా నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అఖిల భారతీయ యాదవ మహాసభ కడప జిల్లా అధ్యక్షులు కోప్పల శివ యాదవ్ మీడియాతో మాట్లాడుతు బోడె రామచంద్ర యాదవ్ నాయకత్వంలో కొత్తగా ఆవిర్భవించిన పార్టీ భారత చైతన్య యువజన పార్టీ ఒక సంచలనం నిర్ణయం ప్రకటించిందని ఈ రాష్ట్రంలో చదువుకొన్న యువతీ యువకులకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంకల్పం తో 500 కంపెనీలతో 50000 ఉద్యోగాలు 50000 కుటుంబాలలో వెలుగులు నింపడానికి ముందుకి వచ్చిన ఎకైక వ్యక్తి మన బోడె రామచంద్ర యాదవ్ మాత్రమే ఆ అరుదైన ఘనత ఆయనకే దక్కుతుందని ఏ పార్టీ కాని ఏ ప్రభుత్వం కాని ఇంత పెద్ద ఉద్యోగ అవకాశాలు సృష్టించిన దాకాలాలు ఈ దేశంలోనే లేవని కొనియాడారు. భారత చైతన్య యువజన పార్టీ ఉద్యోగ సంబరాలలో సెప్టెంబర్ 2,3 తేదీల్లో పాల్గొనండి ఉద్యోగాన్ని సాదించుకోండి అని చదువుకొన్న యువతీ యువకులకు పేరు పేరునా తెలియచేస్తున్నాము. మంగళగిరి నందు డీజీపీ ఆఫీస్ ప్రక్కన గల హ్యాపీ రిసార్ట్స్, https://www.bcyparty.org/jobs ఈ వెబ్సైట్ నందు ఆన్లైన్ లో రిజిస్టర్ చేసుకోండి, రిజిస్టర్ చేసుకున్న వారు కూడా తప్పకుండా మీ యొక్క బయోడేటా సర్టిఫికెట్స్ కచ్చితంగా తీసుకుని రావాలని తెలియజేశారు.

అభివృద్ధి,సంక్షేమానికి మారు మారుపేరు జగనన్న

---- ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ----

విశాలాంధ్ర-రామాపురం : అభివృద్ధి, సంక్షేమానికి మారు పేరు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, మాట తప్పని నాయకుడిగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయడంలో దేశానికే జగనన్న ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నమయ్య జిల్లా వైఎస్ ఆర్సిపి అధ్యక్షులు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని నల్లగుట్టపల్లె గ్రామ పంచాయతీలో రెండవ రోజు గడప గడప కు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు.బిసి కాలనీ, నల్లగుట్టపల్లె కస్బా, కొత్తపల్లె లలో గడప గడప కు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, ప్రజా సమస్యలుపై ఆరాతీశారు. ఎంఎల్ ఏకి ఇంటింటా ఆత్మీయ స్వాగతాలు, అపూర్వ ఆదరణ లభించాయి.పండుగ వాతావరణంలో సాగిన గడప గడప కు మన ప్రభుత్వం కొనసాగింది. ప్రజలతో మమేక మవుతూ, సమ స్యల పై ఆరా తీస్తూ..ప్రభుత్వ పథకాలును శ్రీకాంత్ రెడ్డి వివరి ంచారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్రలా నిలిచిపోయారని అన్నారు.మరో మారు జగనన్న ను ముఖ్య మంత్రి చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజాధంనంలో తండ్రికి మించిన తనయుడిగా జగన్మో హన్ రెడ్డి పేరు ప్రఖ్యాతులు సంపాదించు కున్నారన్నారు. బిసిల హృదయంలో జగన్, జగన్ హృదయం లో బిసి ల ఉన్నారన్నారు .గడప గడప కు మన ప్రభుత్వ కార్యక్రమం హృద్యమైన సన్నివే శాలకు వేదిక అవుతోంది.ఒకరు కృతజ్ఞత చెప్పుచున్నారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి మండల కన్వీనర్ గడికోట జనార్ధన్ రెడ్డి, జెడ్ పి టిసి మాసన వెంకట రమణ,క్లాస్ వన్ కాంట్రాక్టర్ పెంచల్ రెడ్డి,సింగల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, వైస్ ఎంపిపి రవి శంకర్ రెడ్డి(బాబు), హస్త కళల డైరెక్టర్ హుసేన్, సర్పంచ్ నాగభూషన్ రెడ్డి, యువజన విభాగపురాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, స్థానిక నాయకులు చెన్నారెడ్డి, శ్రీధర్ రెడ్డి,భక్త వత్సల రెడ్డి,సత్యా యాదవ్ , పలు గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసి లు, నాయకులు పాల్గొన్నారు.

ఏజెన్సీ నలందలో రాఖీ పౌర్ణమి వేడుకలు



విశాలాంధ్ర -రాజంపేట : రీజెన్సీ నలంద పాఠశాలలో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి రాఖీ పండుగ గొప్పతనాన్ని తెలుపుతూ రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విద్యార్థులకు విషయ అవగాహన కలిగేలా మన సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలిసేలా చేయడం కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విద్యాసంస్థల సిఏఓ జి.విజయ చందు తెలిపారు. రాఖీ అంటే కేవలం చేతికి కట్టుకునే దారం కాదని, అది ఒక ఆత్మీయ బంధం బాధ్యత అని చిన్నారులకు తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని పాఠశాల ప్రిన్సిపల్ డి.మురళీమోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రైమరీ ఇన్చార్జి జయశ్రీ, ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనసేన సిద్ధాంతాలు ప్రజలలోకి తీసుకెళ్తా: ఎల్లటూరు శ్రీనివాసరాజు



విశాలాంధ్ర-రాజంపేట : జనసేన సిద్ధాంతాలు, అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలలోకి తీసుకెళ్తానని రాష్ట్ర డిఆర్డిఏ మాజీ ఉద్యోగి ఎల్లటూరు శ్రీనివాసరాజు తెలియజేశారు. గురువారం పట్టణ శివారులోని ఎల్లమ్మ ఆలయం వద్ద గల జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు, భావాలు తనను చాలా ఆకర్షించాయన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ నియోజకవర్గంలో జనసేన బలోపేతానికి ఒక జన సైనికుడిలా పనిచేస్తానని అన్నారు. త్వరలోనే జనసేన తీర్థం పుచ్చు కోనున్నట్లు తెలియజేశారు. సెప్టెంబర్ రెండవ తేదీ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్క రించుకొని స్థానిక జనసేన కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రక్తదానం మరొకరి ప్రాణాన్ని నిలుపుతుందని, ఈ రక్తదాన శిబిరానికి పవన్ కళ్యాణ్ అభి మా నులు, జనసైనికులు, కార్యకర్తలు, మెగా అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రక్తదాన శిబిరంతోపాటు భారీ అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లటూరు శివరామరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.లు ధరించి రాఖీ పండుగ గొప్పతనాన్ని తెలుపుతూ రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విద్యార్థులకు విషయ అవగాహన కలిగేలా మన సంస్కృతి, సంప్రదాయాల గురించి తెలిసేలా చేయడం కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విద్యాసంస్థల సిఏఓ జి.విజయ చందు తెలిపారు. రాఖీ అంటే కేవలం చేతికి కట్టుకునే దారం కాదని, అది ఒక ఆత్మీయ బంధం బాధ్యత అని చిన్నారులకు తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని పాఠశాల ప్రిన్సిపల్ డి.మురళీమోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రైమరీ ఇన్చార్జి జయశ్రీ, ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ బీమా చేయించుకోవాలి



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతి ఒక్కరూ భీమా కలిగి ఉండాలనే ఉద్దేశంతో క్రింది స్థాయి నుండి భీమ అందుబాటులోకి తెస్తున్నట్లు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ రాకేష్ కశ్యప్ అన్నారు గురు వారం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయము నందు కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలైనటు వంటి పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలను బిసినెస్ కరెస్పాండెంట్స్ పాయింట్స్ వద్దనే, ఈ పథకాలలో తమ పేర్లను నమోదు చేసుకునేలా బ్యాంక్ చైర్మన్ రాకేష్ కశ్యప్ అన్నారు. ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ ముఖ్య ఉద్దేశమైన బీమా మరియు పెన్షన్ సదుపాయలను 10 జిల్లాలలో గల తమ శాఖల ద్వారా గ్రామాలలో ఉన్న తమ ఖాతాదారులందరికి బీసీ పాయింట్ల ద్వారా విస్తరింపజేయాలని బ్యాంక్ చైర్మన్ రాకేష్ కశ్యప్ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సందీప్ జె గౌరీ కెనరా బ్యాంక్ సిజిఎం కెవిఎస్ ప్రసాద్, జిఎం నాబార్డ్ రవి వర్మ, జీఎం విజయవాడ సర్కిల్ ఆఫీస్ కెనరా బ్యాంక్ ఎంఎస్ రూప ఏజీఎం తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి పిల్లి నాగరాజు మధ్యాహ్నం భోజనాన్ని ఆకస్మిక నిర్వహించారు. గురువారం మధ్యాహ్నం పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు.తానే స్వయంగా విద్యార్థులకు వడ్డించారు.భోజన నాణ్యత పై అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఖచ్చితంగా అమలు చేయాలని భోజనం నిర్వాహకులను ఆదేశించారు. నిర్లక్ష్యం చూపకుండా పర్యవేక్షించాలని స్థానిక హెచ్‌ఎం ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గౌస్ మొహిద్దీన్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై పోస్టులు పెట్టినందుకే నాపై దాడి

- శ్రీనివాసులు రెడ్డి, శేఖర్ రెడ్డి



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేస్తున్న ఇసుక అక్రమ రవాణా గురించి ఫేస్బుక్లో పోస్టు పెట్టానని నన్ను కిడ్నాప్ చేసి దాడి చేశారని శ్రీనివాసులు రెడ్డి, గంగవరం శేఖర్ రెడ్డిలు ఆరోపించారు గురువారం వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాతో పాటు, మా నాయకుడు గంగవరం శేఖర్ రెడ్డి ని కూడా చంపుతామని ఫోన్లో బెదిరించారన్నారు. నా కిడ్నాప్ లో ఎమ్మెల్యే పాత్ర ఉందని తెలిపారు. కిడ్నాప్ విషయంపై యర్ర గుంట్ల పోలీస్ స్టేషన్లో లో పిర్యాదు చేశానని తెలిపారు. నన్ను ఎర్రగుంట్ల రోడ్డులోని అయ్యప్ప గుడి నుంచి బలవంతంగా కార్లలో ఎత్తుకెళ్లారని తెలిపారు.కిడ్నాప్ తర్వాత కిడ్నాపర్లు ఎమ్మెల్యే కి ఫోన్ చేసి, స్పీకర్ ఫోన్ ఆన్ చేసి అయకు వినిపించారన్నారు.దారి వెంట నన్ను కొట్టుకుంటూ, తిడుతూ అర్టి పిపి రోడ్డులో రైల్వే గేట్ వరకు తీసుకెళ్లారన్నారు.నన్ను కాదు నా నాయకుణ్ణి కూడా చంపుతామని బెదిరించారని తెలిపారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై సోషల్ మీడియాలో నీ పాపం పండింది, పైన దేవుడు ఉన్నాడని నీ పోస్టు పెట్టింది వాస్తవం కానీ నేను తప్పుగా పెట్టలేదు. అన్ని అన్ని వాస్తవాలే పోస్ట్ పెట్టానని తెలిపారు. అనంతరం గంగవరం శేఖర్ రెడ్డి మాట్లాడుతూమీడియా చురుగ్గా పనిచేయడం వల్లే మాలెపాడు శ్రీనివాసులరెడ్డి కిడ్నాప్ కు కారణం అయిందన్నారు. 2019 లో పార్టీ కోసం ఎన్నికల్లో వైసిపి కోసం పని చేశాడని తెలిపారు. శ్రీనివాసులు రెడ్డి భార్య మెడలో బంగారు నగలు అమ్మి పార్టీ కోసం సేవ చేశాడని తెలిపారు. ఇలాటి కార్యకర్తలు జమ్మలమడుగు నియోజకవర్గంలో చాలా మంది ఉన్నారని తెలిపారు. అలాంటి వైసిపి కార్యకర్తల పై కిడ్నాప్ చేసి, కొట్టడం దారుణం అని తెలిపారు. ఇక సర్పంచ్ రాముడు నీ కూడా రెండు గంటల పాటు ఇంట్లో ఎమ్మెల్యే నిర్బంధించి బెదిరింపులకు గురిచేశా డన్నారు.ఎమ్మెల్యే బెదిరింపులకు భయపడే వారులేరన్నారు. నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు.నాకు లెటర్ పంపలేదు, ఎవరూ సంప్రదింపులు చేయలేదు. అన్నారు.గత ఎన్నికల్లో వైసిపి కోసం పనిచేశాను, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గెలుపు కోసం పనిచేశాను. ఎమ్మెల్యే వల్ల కార్యకర్తలకు అన్యాయం జరిగిందని ప్రశ్నిస్తే నేను వైసిపి వ్యక్తిని కాదంటున్నారు. ఈ కిడ్నాప్ పై పోలీసులు చర్య తీసుకోవాలని ఇలాంటి చర్యలు భవిష్యత్తులో జరగకూడదని తెలిపారు.

సంస్కృతి సాంప్రదాయానికి మారుపేరే రాఖి : సిడిపిఓ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సంస్కృతి, సాంప్రదాయానికి మారుపేరే రాఖి పండగ అని సిడిపిఓ రాజేశ్వరి పేర్కొన్నారు. గురువారం చిట్వేల్, పెనగలూరు మండలాల ప్రాజెక్టు పరిధిలో సిడిపిఓ రాజేశ్వరి అధ్వర్యంలో రాఖీ పౌర్ణమి సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రేమాభిమానాలు తగ్గుముఖం పడుతున్న ఈ రోజులలో నేనున్నానంటూ బంధం మరింత బలపడేవిధంగా ప్రతి ఒక్కరి లోనూ ఆత్మీయ ఉత్సాహాన్ని నింపుతుందన్నారు.సమాజం బలహీ నం కాకుండా ఉండాలంటే బంధాలకు విలువ ఉండాలన్నారు. ఆడపిల్ల తన తోబుట్టువైన అన్న లేదా తమ్ముడు జీవితంలో వేసే ప్రతి అడుగూ విజయం వైపే పడాలని,విజయ వంతం కావాలని నుదుటిన బొట్టు పెట్టి రాఖీ కట్టి సంతోషాన్ని చాటుకుంటారన్నారు. రక్షాబంధన్ పండుగ భారతదేశ సంస్కృతికి, సాంప్రదాయానికి అన్నా చెల్లెళ్ల అనురాగానికి అప్యాయతకు మారుపేరుగా చరిత్రలో నిలిచిపోయే సంఘటనలను విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. అలెగ్జాండర్ ను ఎదురించిన భారత రాజు పురుషోత్తముడు గెలిచిన పిదప అలెగ్జాండర్ కు పురుషో త్తముడు రక్షాబంధన్ కట్టి విడిపించిన విధానం గురించి విద్యార్థులకు వివరించారు.అలాగే కార్గిల్ యుద్ధం సందర్భంగా భారతదేశంలోని మహిళలందరూ సైనికులకు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారన్నారన్నారు. విద్యార్థులు ఒకరినొకరు రాఖీలు కట్టుకుని ఆనందాన్ని సిడిపిఓ తో,గ్రేడ్-1 సూపర్ వైజర్ తో, అంగన్ వాడి వర్కర్స్ తో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 1 సూపర్ వైజర్ వసుంధరమ్మ,అంగన్ వాడి వర్కర్ విమల, హెల్పర్ వెంకటలక్ష్మి, తల్లులు, పిల్లలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-సంబేపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం విద్యార్థులకు కార్పొరేట్ హంగులతో కూడిన ప్రోగ్రెస్ కార్డులను ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో నిర్వహించిన పరీక్షలలో విద్యార్థుల ప్రగతి ఎలా ఉందో ప్రోగ్రెస్ కార్డులలో నమోదు చేశామన్నారు. అంతేకాక తరగతి గదిలో విద్యార్థి ప్రతిభ, మార్కులు ఎలా వస్తున్నాయో ఇంటి దగ్గర ఉన్న తల్లిదండ్రులకు ప్రోగ్రెస్ కార్డుల ద్వారా తెలియజేస్తున్నామన్నారు. ఈ ప్రోగ్రెస్ కార్డులలో సంబంధిత విద్యార్థి పాఠశాలకు ఏ ఏ నెలలో ఎన్ని రోజులు హాజరైనది కూడా నమోదు చేస్తున్నామన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రోగ్రెస్ కార్డులను రూపొందించి విద్యార్థులకు అందజేయడం సంతోషకరంగా ఉందన్నారు. తల్లిదండ్రులు వాటిని పరిశీలించి, సంతకం చేసి తిరిగి పాఠశాలకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌ల వినియోగంతో నాణ్యమైన విద్య

జిల్లా నోడల్ ఆఫీసర్ సుధాకర్ వెల్లడి

విశాలాంధ్ర-సంబేపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన ట్యాబ్‌ల వినియోగం వలన నాణ్యమైన విద్య సమకూరుతున్నదని, విద్యా ప్రమాణాలు పెంపొందుతున్నాయని అన్నమయ్య జిల్లా బైజూస్ నోడల్ ఆఫీసర్ చిట్లూరి సుధాకర్ తెలిపారు. గురువారం ఉదయం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయు లకు ట్యాబ్‌ల వినియోగంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ట్యాబ్ లో ఇచ్చిన కంటెంట్ తప్ప ఇంటర్నెట్ కంటెంట్ ను అప్లోడ్ చేసేందుకు, డౌన్లోడ్ చేసేందుకు అవకాశం లేకుండా ట్యాబ్ ల సాఫ్ట్ వేర్ ను రూపొందించడం జరిగిందన్నారు. సరైన అవగాహన లేకపోవడం వల్ల కొందరు విద్యార్థులు యాప్స్ లను డౌన్లోడ్ చేసేందుకు ప్రయత్నించడంతో కొన్ని ట్యాబ్ లలో సాంకేతికంగా ఇబ్బందులు తలెత్తి పని చేయలేదన్నారు. ఎక్కడ తప్పు జరిగింది విద్యార్థులు గుర్తించలేకపో వడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఇప్పుడు అన్ని ట్యాబ్‌లలో గూగుల్ అథంటికేటర్ సాఫ్ట్వేర్ ను అప్లోడ్ చేస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థుల తో వారు ముఖాముఖి మాట్లాడారు. ట్యాబ్ ల వినియోగంపై విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ప్రభుత్వం అందించిన ట్యాబ్ లను సక్రమంగా ఉపయోగించుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ డిస్టిక్ నోడల్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకు సంఘీభావం

200 రోజులకు తెలుగుదేశం పార్టీ నాయకుల సంఘీభావం

విశాలాంధ్ర-కమలాపురం : తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు జాతీయ తెదేపా కార్యదర్శి యువ నాయకుడు నారా లోకేష్ కొనసాగిస్తున్న యువగళం పాదయాత్ర ఓ సంచలమని తెదేపా జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా, జిల్లా తెదేపా నాయకుడు శివారెడ్డి, కన్వీనర్ రాఘవ రెడ్డిలు అన్నారు. గురువారం స్థానిక మూడు రోడ్ల కూడలి నుండి తెదేపా కార్యాలయం వరకు తెదేపా నాయకులు అభిమానులు కార్యకర్తలు రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాలతో నారా లోకేష్ యువగళం పాదయాత్ర 200 రోజులకు చేరుకోవడంతో సంఘీభావంగా పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని హర్షం వ్యక్తంచేశారు.ఈ యువగలంతో రాష్ట్రంలో గ్రామ గ్రామాన ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందడుగు వేస్తున్న నారా లోకేష్ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ సిహెచ్సి చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, నగర అధ్యక్షుడు దివాకర్ రెడ్డి కాపు మల్లేష్, ధర్మారెడ్డి, కంకర సుబ్బారెడ్డి, బోయిళ్ళ శివ శంకర్ రెడ్డి, పల్లె రామసుబ్బారెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

భార్యను నరికిన భర్త

- ప్రాణాపాయ స్థితికి చేరుకున్న బాధితురాలు
- హత్యా యత్నం ఘటనతో ఉలిక్కిపడ్డ మదనపల్లి

విశాలాంధ్ర-మదనపల్లి : అన్యోన్యంగా ఉండాల్సిన దంపతుల మధ్య చిన్న చిన్న మనస్పర్థలతో భార్య భర్తను దూరం పెట్టింది. దీంతో భర్త భార్యపై విద్వేషం పెంచుకున్నాడు. ఏడాది కాలంగా భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతుండగా పెద్దలు పంచాయతీలు పెట్టి సర్దుబాటు చేశారు. అయిన భార్యలో మార్పు రాకపోవడంతో సహనం కోల్పోయిన భర్త గురువారం వేకువ జామున ఇంటి ముందు చెత్త ఊడస్తుండగా వెళ్లి తరిమి తరిమి నరికిన హత్యా యత్నంకు పాల్పడ్డాడు. కొడవలితో నరకడంతో ఒక్కసారిగా రక్తపు మడుగులో నడిరోడ్డుపై కుప్పకూలిపోయి ప్రాణాపాయ స్థితికి చేరుకుంది స్థానికులు బాధితురాలిని జిల్లా ఆస్పత్రికి తరలించగా అత్యవసర విభాగం డాక్టర్లు మెరుగైన వైద్యం అందించడంతో కోలుకుంతుండగా హత్యాయత్నం ఘటనతో మదనపల్లి ఉలిక్కిపడింది. తీవ్ర కలకలం రేపిన హత్యాయత్నం ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా, మదనపల్లె మండలం, సిటీయం పంచాయతీ, చిలకవారిపల్లికి చెందిన బోయ పారపట్ల రఘు, లక్ష్మీదేవీలు 25 ఏళ్ళ క్రితం బ్రతుకు దెరవు కోసం మదనపల్లి వచ్చి స్థిరపడ్డాడు. మదనపల్లె పట్టణం లోని బాపూజీ పార్క్ వద్ద అద్దె ఇంట్లో వుంటూ భార్య భర్తలు తోపుడు బండి పై పళ్ళ వ్యాపారం చేస్తూ తన ముగ్గురు పిల్లలను ఉన్నత చదువులు చదివించి పెళ్లి చేశారు. ముగ్గురు కొడుకులు వేరు వేరుగా ఉంటున్నా.. దంపతులు మాత్రం కలిసే ఉంటున్నారు. ఇంతలో వారి దగ్గరి బంధువులకు హోటల్ ఉండడంతో హోటల్ యజమానురాలి మాటలు విని లక్ష్మీదేవి(50) భర్తకు దూరంగా ఉంటోంది. దీంతో ఇద్దరూ తరచూ గొడవలు పడుతున్నారు. బుధవారం రాత్రి ఇంటికి వచ్చిన రఘుకు భార్య తలుపు తీయక పోవ దంతో రాత్రంతా బయటే ఉండిపోయాడు. భార్య ఇంటికి వచ్చేదాకా వేచి ఉండాలని, తాడోపేడో తేల్చుకోవాలని ఇంటి పరిశి రాలలోనే పడిగాపులు కాశాడు. గురువారం వేకువజమున తన ఇంటికి వచ్చిన లక్ష్మీదేవి ఇంట ముందు చెత్త ఊడుస్తూ ఉండగా భర్త కొడవలి తీసుకుని వచ్చాడు. గమనించిన ఆమె వెంటనే పరుగులు తీసి రోడ్డుపైకి రావడంతో తరుముతూ స్థానిక బాపూజీ పార్కు వద్దకు వచ్చి రోడ్డుపైన భార్య లక్ష్మీదేవిని చుట్టుపట్టుకుని కొడవలితో అతి కిరాత కంగా పలుమార్లు దాడి చేసి నరికాడు. తలకు చేతలకు బల మైన గాయాలు కావడంతో రక్తపు మడుగులు ఆమె కుప్పకూలి పోయింది. చనిపోయిందనుకుని



భర్త ఆమెను వదిలి రోడ్డు పక్కన నిలబడి కొడవలి చేత బట్టి చూస్తుండగా స్థానికులు అక్కడికి వచ్చి భయ భ్రాంతులకు గురయ్యారు. ఆమెను పలకరించడానికి గాని ఆసు పత్రికి తరలించడానికి గాని ఎవరూ సాహసించలేకపోయారు. మహి ళను హత్య చేశారన్న వార్త పట్టణంలో దావనలముల వ్యాపించ డంతో ఘటనా స్థలం వద్దకు చేరుకున్న స్థానికులు గుమ్ము గుడి కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. వెంటనే రక్తపు మడుగులో పడి ఉన్న బాధితురాలని చికిత్సల నిమిత్తం ఆటోలో మదనపల్లి జిల్లా ప్రభుత్వా సుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు ఆమెకు మెరుగైన వైద్యం అందించారు. మహిళపై కొడవలితో దాడి వార్త తెలుసుకున్న రెండవ పట్టణ పోలీసులు, ఇన్చార్జి సీఐ మహబూబ్బాషా, రూరల్ సీఐ సత్యనారాయణ, ఎస్సై హేమాద్రి జిల్లా ఆస్పత్రికి చేరుకుని బాధితురాలని పరిశీలించి కేసు దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం ఆమెను మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి ఐసియులో చేర్పించే ఏర్పాట్లు పోలీసులు చేశారు. ప్రాణాపాయం తప్పి లక్ష్మీదేవి కోలుకుంటుంది. భార్యపై హత్యాయత్నానికి పాల్పడిన రఘును రెండవ పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.